నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
గురువారం | సెప్టెంబర్ 28, 2023 | www.navatelangana.com

పాఠశాల అభివృద్ధిని కొనసాగించాలి



నవతెలంగాణ-మట్టెవాడ

ప్రభుత్వ ఉన్నత పాఠశాల మట్వాడ కు ప్రమోషన్ ద్వారా నియామకమైన ప్రధానోపాధ్యాయురాలు కె అరుణ స్థానిక కార్పొరేటర్ తేజస్వి శిరీష్ (ఎస్ఎస్ఎస్) మర్యాదపూర్వకంగా బుధవారం కలిశారు. ఈసందర్భంగా కార్పొరేటర్ ప్రధానోపాధ్యాయురాలిని శాలువాతో సత్కరించారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ స్థానిక కార్పొరేటర్ తేజస్వి శిరీష్ పాఠశాల అభివృద్ధికి చేస్తున్న కృషిని తన హయాంలో కూడా కొనసాగించాలని మనవి చేశారు.పాఠశాల అభివద్ధి కార్యక్రమాల ప్రణాళిక గూర్చి చర్చించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాస రావు, ఉపాధ్యాయులు దేవులపల్లి కిరణ్ కుమార్ , ప్రభాకర్, పి ఈ టి యాస్మిన్ ఎస్ఎంసి చైర్మన్ రమేష్ పాల్గొన్నారు.

ఆదర్శకాలనీలో ఘనంగా గణపతి నిమజ్జనం



నవతెలంగాణ-మట్టెవాడ

నగరంలోని రంగశాయిపేట ఆదర్శ కాలనీలో ఫ్రెండ్స్ యూత్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో ఏ ర్పాటు చేసిన గణపతి నవరాత్రులు బుధవారం ముగిశాయి. బుధవారం నిమజ్జనం కార్య క్రమంలో భాగంగా గణనాధునికి విశేష పూజలు నిర్వహించి లడ్డు వేలం పాట నిర్వహించారు. ఈవేలం పాటలో అవునూరు సుభద్ర-రాజయ్య దంపతులు రూ.5816లకు వేలం పాడి లడ్డును కైవసం చేసు కున్నారు. అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి చెరువులో నిమజ్జనం చేశారు. ఈకార్యక్రమంలో యూత్ సభ్యులు బైరీ ఈశ్వర్, అవునురి హరీష్, సురేష్ ఊరుగంటి రాజు, అవునూరి రాజ్ కుమార్, శివ, శంకర్, పవన్, మనీ, చరణ్, హర్షమింటు, బైరి వరుణ్, పరికిపండ్ల ఆర్యన్, కాలనీవాసులు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ జీతం ఇవ్వాలి



నవతెలంగాణ-డెస్క్

గత 18 సంవత్సరాలుగా కనీస వేతనం లేకుండా పనిచేస్తున్న ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఫిక్స్ జీతం నిర్ణయించి అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి వేల్పుల.సారంగపాణిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత మూడు రోజులుగా సమ్మె లో భాగంగా బుధవారం సమ్మెలో భాగంగా కడిపికొండ పీహెచ్‌సీల మందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యం లో వచ్చే పారితోషికాలు సరిపోక ఆశా వర్కర్లు ఆర్థిక ఇబ్బందులకు గురౌతున్నారు. కావున ఆశాలకు పారితోషికాలను రూ. 18,000/- లకు పెంచి ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలని లేనియెడల సమ్మెను ఉధతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల యూనియన్ నాయకులు చెన్న బోయినశ్రీవాణి సింగారపు రజిత కోమల స్వరూప రాధా లతా ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

దళితబంధు లబ్ధి వచ్చేదెన్నడో..?

ఆశావహుల్లో ఆందోళన..?

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళితబంధు పథకం లబ్ధి కోసం ఇప్పటికే ఎంపికైన లబ్ధిదారులు, ఆశావహులు ఎదురుచూస్తున్నారు. ఈ పథకం 2021 ఆగస్టులో ప్రారంభం కాగా తొలి దశలో లబ్ధిదారులకు సర్కార్ నిధులను వారి ఖాతాల్లో జమ చేసింది. ఈమేరకు లబ్ధిదారులకు లబ్ధి చేకూరింది. హన్మకొండ జిల్లాలో తొలిదశలో 252 యూనిట్లను మంజూరు చేశారు. ఈ క్రమంలో లబ్ధిదారులకు రూ.25 కోట్ల మేరకు లబ్ది చేకూరింది. నేరుగా నిధులు లబ్ధిదారుల ఖాతాల్లోనే జమ కావడం, 100 శాతం సబ్సిడీ కావడంతో లబ్ధిదారుల్లో హర్షం వ్యక్తమైంది. తాజాగా రెండో విడత దళిత బంధు పథకం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి నేటికీ పథకం మంజూరు కాకపోవడంతో ఆశావహుల్లో ఆందోళన వ్యక్తమవుతుంది. ఎన్నికలు సమీపిస్తున్నందునా ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేస్తే పథకం అమలు అర్ధాంతరంగా నిలిచిపోయే అవకాశాలుంటాయని ఆశావహుల్లో ఆందోళన వ్యక్తమవుతుంది. దరఖాస్తులను పరిశీలించి ఎంపిక చేసిన వారికి వారి ఖాతాల్లో నిధులు జమ కాలేదు. దీంతో వారిలో ఆందోళన మరింత పెరిగింది. ఎన్నికల షెడ్యూల్ వచ్చే నాటికి నిధులు జమ అయితేనే లబ్ది పొందే అవకాశముందని భావిస్తున్నారు. ఇది ఎమ్మెల్యేలకు సైతం ఇబ్బందికరంగా మారింది. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు లేని ప్రాంతాల్లో విపక్ష ఎమ్మెల్యేలను కాదని, బిఆర్ఎస్ నేతలకే ఎంపిక బాధ్యతలను ఇవ్వడం విమర్శలకు తావిచ్చింది. దళితబంధు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి హన్మకొండ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా చేపట్టి దళితులందరికీ దళితబంధు పథకాన్ని అమలు చేసింది. ఈ పథకం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ పథకం కింద లబ్దిదారులకు రూ.10 లక్షలు నేరుగా వారి ఖాతాల్లోనే జమ కావడం, బ్యాంకు లింకేజీ లేకపోవడం లబ్దిదా రులకు వరంగా మారింది. దీంతో ఈ పతకం ప్రతిష్టాత్మకంగా మారింది. వంద శాతం సబ్సిడీతో ఈ పథకాన్ని అమలు చేస్తుండడంతో ఈ పథకాన్ని ఆదరణ పెరిగింది. తొలిదశలో 2021 ఆగస్టులో ఈ పథకాన్ని ప్రారంభించి అమలు చేశారు. రెండో దశలో తాజాగా పెద్ద సంఖ్యలో దళితులు ఈ పథకం కోసం దర ఖాస్తు చేసుకున్నారు. ఎమ్మెల్యేలు ఈ మేరకు ఎంపిక చేసిన లబ్దిదారుల జాబి తాలను కలెక్టర్‌లకు అందచేసి తద్వారా ప్రభుత్వానికి సమర్పించారు. అయినా నేటికీ వారి ఖాతాల్లో నిధులు జమ కాలేదు. దీంతో ఆశావహుల్లో ఆందోళన తీవ్ర తరమైంది.

విపక్ష ఎమ్మెల్యేలకు ఝలక్..

దళితబంధు పథకం అమలుపై తీవ్ర ఆరోపణలు సైతం వున్నాయి. బీఆంఎస్‌కు చెందిన ఎమ్మెల్యేలు మాత్రమే లబ్దిదారులను ఎంపిక చేస్తున్నారు. ప్రతి పక్షాలకు చెందిన ఎమ్మెల్యేలు వున్న చోట బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జిలకు అధికారాలు ఇవ్వడం విమర్శలకు తావిచ్చింది. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేవలం ఆ పార్టీకి చెందిన కార్యకర్తలకే ఈ పథకాన్ని వర్తింపచేయడం కూడా ఆరోపణలు తీవ్రం కావడానికి కారణంగా మారింది. ములుగు ఎమ్మెల్యే సీతక్క కాంగ్రెస్ పార్టీ నేత కావడంతో ఆనియోజకవర్గంలో మంత్రి సత్యవతిరాథోడ్ లబ్దిదారులను ఎంపిక చేస్తున్నారు. మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు చెందిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు వుండగా, జడ్పీ చైర్మన్ పుట్ట మధు లబ్దిదారులను ఎంపిక చేస్తున్నారు. తొలుత రాష్ట్ర ప్రభుత్వం లబ్దిదారుల ఎంపికను ఎమ్మెల్యేలకే వదిలిపెట్టగా, విపక్ష ఎమ్మెల్యేలున్నచోట బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జిలకు అధికారం కట్టపెట్టడం విమర్శలకు తావిచ్చింది.

ఆశావహుల ఎదురుచూపులు

రాష్ట్ర ప్రభుత్వం దళితబంధు పథకం కింద రెండో విడతలో ఎంపికైన లబ్ది దారులకు నేటికీ వారి ఖాతాల్లో నిధులను జమ చేయకపోవడం వారి ఆందోళనకు కారణమైంది. ఎన్నికల షెడ్యూల్ అక్టోబర్ మొదటి వారం లేదా రెండో వారంలో వస్తుందన్న ప్రచారం నేపథ్యంలో ఆశావహుల్లో ఆందోళన మరింత పెరిగింది. ఎన్నికల షెడ్యూల్ వచ్చేలోపు నిధులు జమ కాని పక్షంలో పథకం అమలు ప్రశ్నార్ధకమేనని లబ్దిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హన్మకొండ జిల్లాలో తొలుత 250 యూనిట్లను దళిత బంధు కింద రూ.25 కోట్లతో మంజూరు చేసి పంపిణీ చేశారు. రెండో విడతలో ఇప్పటి వరకు నిధులను జమ చేయలేదు.

ఈ విష యంలో లబ్దిదారులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టు, ఎమ్మెల్యేల చుట్టు ప్రదక్షిణలు చేస్తున్నారు.

మణిపూర్‌లో అసలేం జరుగుతోంది

ఇద్దరు విద్యార్థుల దారుణ హత్య వెనుక సూత్రధారులెవరు: సీపీఎం



నవతెలంగాణ-డెస్క్

హన్మకొండ, మణిపూర్ వరస ఘటనల పై అసలు సూత్రధారులు ఎవరు అని సీపీఎం హన్మకొండ కార్యదర్శి వర్గ సభ్యులు సారంపెల్లి వాసుదేవరెడ్డి ప్రశ్నించారు. బుధవారం సీపీఎం హన్మకొండ సౌత్ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి మంద సంపత్ అధ్యక్షతన అదాలత్ సెంటర్ లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి అందరి ముందే సామూహిక అత్యాచారం, మణిపూర్‌లో దారుణ ఘటన వెలుగులోకి..ఈ ఫోటోలు వైరల్ కావడంతో మణిపూర్ లో తాజాగా మరోసారి హింస చెలరేగింది. రాజధాని ఇంఫాల్ లో మంగళవారం వందలాది మంది విద్యార్థులు నిరసన చేపట్టారు. అప్రమత్తమైన భద్రతా బలగాలు విద్యార్థులను చెదరగొట్టేందుకు టియర్ గ్యాస్ ప్రయోగించారు. ఆగ్రహించిన రాష్ట్రంలోని విద్యార్థులు ఘటనకు నిరసనగా పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అలకుంట్ల యకయ్య, దూడపాక రాజేందర్, నోముల కిషోర్, కంచర్ల కుమరస్వామి, పల్లకొండ శ్రీకాంత్, సాంబరాజు శ్వేతా, రమేష్, రాజు, రాణి, స్రవంతి, చామంతి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు..

నేడు మంత్రి హరీష్‌రావుచే వైద్య విద్య కళాశాల శంకుస్థాపన

ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ ప్రావీణ్య



నవతెలంగాణ-నర్సంపేట

నేడు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి టీ.హరీష్‌రావు వైద్య విద్య కళాశాల శంకుస్థాపన చేయనున్నారు. నర్సంపేట పట్టణంలోని సర్వాపురం రెవిన్యూ పరిధిలో పాకాల రోడ్డులో నిర్మితం అవుతున్న ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి ఆవరణంలో తాజాగా రూ.183 కోట్లతో మంజూరు అయిన వైద్య విద్యా కళాశాల నిర్మాణ పనులకు మంత్రి హరీష్‌రావు శంకుస్థాపన చేయనున్నారు. మధ్యాహ్నం 12:30 గంటలకు ముగించుకొని ఒంటి గంటకు వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించనున్న బహిరంగ సభలో మంత్రి పాల్గొంటారు. అక్కడి నుంచి మహబూబాబాద్ జిల్లాలోని మరిపెడలో 100 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేయనున్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య జిల్లా ఆసుపత్రి నిర్మాణ పనులను పర్యవేక్షించారు. సమీపంలోనే వైద్య కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన ఏర్పాట్ల పనులను పరిశీలించారు. మార్కెట్‌లో నిర్వహించనున్న బహిరంగ సభ స్థలాన్ని సందర్శించారు. దామెర చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజినీకిషన్, ఏసీపీ తిరుమల్, డీఎంఅండ్‌హెచ్‌వో వెంకటరమణ, డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో పీ.ప్రకాశ్, ఆసుపత్రి సూపరిండెంటెండ్ డాక్టర్ పీ.గోపాల్, తహసిల్దార్ విశ్వప్రసాద్ తదితర ఇంజనీరు అధికారులు పాల్గొన్నారు.అనంతరం పట్టణంలోని రామాలయ వీధిలోని ప్రాథమిక పాఠశాలలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు.పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం తదితర సేవలను అడగితెల్సుకున్నారు. అంగన్‌వాడీ టీచర్ నల్లా భారతి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల పైకప్పు పెచ్చులు ఊడి ఇద్దరి విద్యార్థులకు గాయాలు

నవతెలంగాణ-నర్సంపేట

పాఠశాల భవనం పై కప్పు నుంచి పెచ్చులు ఊడి ఇద్దరి విద్యార్థులు గాయాలపాలైయ్యారు. బుధవారం 7వ తరగతి చదువుతున్న అజయ్, మహిధర్ అనే ఇద్దరు విద్యార్థులు మెట్లు ఎక్కుతుండగా పై కప్పు నుంచి పెచ్చులు ఊడి తలపై పడగా గాయాల పాలయ్యారు. వీరిద్దరిని ఉపాధ్యాయులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి అదపులోనే ఉందని వైద్యులు చెప్పారు. పై కప్పు పెచ్చులు ఊడి కిందపడి విద్యార్థులు గాయాలపాలు కాగా విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో అక్కడకు చేరుకొన్నారు.గదులు శిథిలావస్థలో ఉండగా మరమ్మత్తులు చేయకుండా విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడడం ఎంతవరకు సమంజసమని ప్రధానోపాధ్యయుడిని ప్రశ్నించారు. త్వరలోనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి మరమ్మత్తులు చేయిస్తానని వారికి నచ్చజెప్పారు. ప్రాణాపాయ పరిస్థితి నుంచి విద్యార్థులు బయటపడగా తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

ప్రజా ఉద్యమంలో మావోయిస్టుల పాత్ర కీలకం

సీపీఐ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి



నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రజా ఉద్యమంలో మావోయిస్టుల పాత్ర కీలకమని సీపీఐ రాష్ట్ర మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి అన్నారు. మండలంలోని అనంతసాగర్‌లో మాజీ మావోయిస్టు మజ్జిగ బాలరాజు 5వ వర్ధంతి వేడుకలను కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా అనంతసాగర్ గ్రామంలో సీపీఐ(ఎంఎల్) పార్టీ జెండాను ఆవిష్కరించి బాలరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాంతర పాలనలోనే నిరుపేలకు న్యాయమైన సేవలు అందుతాయన్నారు. ప్రశ్నించే గొంతుకలు మూగబోయినంత కాలం ప్రభుత్వ పాలనలో ప్రజలు దోపిడికి గురవుతూనే ఉంటారని అన్నారు. పేద ప్రజల హక్కుల సాధనలో ప్రభుత్వ నిషేధిత మావోయిస్టుల ఉద్యమ పోరాటం అగ్రబాగాన నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) నాయకుడు నేదునూరి రాజమౌళి, జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, సీపీఐ (ఎంఎల్) నాయకుడు శ్యాంసుందర్‌రెడ్డి, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామ ఇంచార్జీ లు చిన్న పాక శ్రీనివాస్, బండి సాయిలు అన్నారు. మండలం లోని దౌలత్ నగర్ గ్రామంలో సర్పంచ్ కొల్లూరి వేంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దళిత మహిళలతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో గహలక్ష్మి పథకం,దళిత బంధు పథకం ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం పై సమీక్ష ఎస్సీ కాలనీలోని పెండింగ్ రోడ్లు, రైతులకు అకాల వర్షం పంట నష్టాలపై చెక్ లు పంపిణీ, పెండింగ్ ఆసరా పథకం,మహిళ కమ్యూనిటీ హాల్ నిర్మాణం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.అనంతరం సందర్భంగా వారు మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి దళిత మహిళలతో ముఖాముఖి సమావేశం ఏర్పాటు చేసుకొని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు.ఎస్సీ కాలనీకి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలు మరియు మహిళా బిల్డింగ్ 15 లక్షల రూపాయలు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే రమేష్ కు గ్రామ ప్రజల తరుపున వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బర్ల యాకయ్య, అయిలపాక ఉప్పలయ్య, గాదరి ఉప స్వామి, బర్ల హరీష్, బొట్ల భాస్కర్, అయిలపాక వెంకన్న, బర్ల ఎల్లయ్య, మహిళలు, గ్రామ ప్రజలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మరణించిన బాలుడి ఇంటి పరిసరాలను పరిశీలించిన డీఎంహెచ్‌వో



నవతెలంగాణ-మట్టెవాడ

మరణించిన బాలుడి ఇంటి పరిసరాలను డీఎంహెచ్‌వో డాక్టర్ కాజీపేట వెంకటరమణ పరిశీలించారు. నర్సంపేట్, ప్రోగ్రామ్ ఆఫీసర్ , ఆరోగ్య సిబ్బందితో కలిసి మంగళవారం మరణించిన బాలుని ఇంటికి బృందంతో స్వయంగా కలిసి వెళ్ళి బాలుని మరణనికి గల కారణాల గురించి వారి తల్లిదండ్రులతో బంధుమిత్రులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకొన్నారు. బాలుడు జ్వరంతో మాత్రమే మరణించాడని ధ్రువీకరించడం జరిగింది. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ బాలుని ఇంటి పరిసర ప్రాంతాల్లో రక్త పరీక్షల నమూనాలను సేకరించాలని, పరిసర ప్రాంతాల్లో మురికి నీటి నిల్వలు ఉండకుండా చూడాలని, ఆంటీ లార్వా, ఆంటీ అడల్ట్ మేజర్స్ చేపట్టాలని, ప్రజల్లో కీటక జనిత వ్యాధుల వల్ల వచ్చే వ్యాధుల గురించి వాటి నివారణ చర్యల గురించి, దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని, దోమలు పెరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పైన ప్రజల్లో అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ తో కలిసి నర్సంపేట నగరంలోని కరుణశ్రీ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రులను ఆకస్మికంగా సందర్శించారు. సందర్శనలో భాగంగా గర్భ పూర్వ, గర్భస పిండా లింగ నిర్ధారణ చట్టం అనుసరించి, స్కానింగ్ సెంటర్ల పనితీరును, రికార్డులను, హాస్పిటల్ రిజిస్ట్రేషన్, పి సి పిఎన్‌డిటి రిజిస్ట్రేషన్ల వివరాలను పరిశీలించారు. పిసి పిఎన్‌డిటి నియమాల ప్రకారం ఆస్పత్రి యాజమాన్యాలు పాటించవలసిన ప్రమాణాలు ఆస్పత్రిలో సపోర్టింగ్ స్టాఫ్ యొక్క పనితీరును వారికి సంబంధించిన సర్టిఫికెట్లను పరిశీలించారు. ఆసుపత్రిలో స్కానింగ్ మిషన్ ఉన్న గదిలో విధిగా లింగ నిర్ధారణకు సంబంధించి సమాచారంతో కూడిన ఫ్లెక్సీలను ప్రదర్శించాలని వారికి సూచించారు. ఈ సందర్శనలో వారితోపాటు . ప్రకాష్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మధుసూదన్, నవీన్ రాజ్ కుమార్, ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ముడుసు నరసింహకు పితృ వియోగం: ఎమ్మెల్యే ఆరూరి సంతాపం



నవతెలంగాణ-కాశిబుగ్గ

తెలంగాణ ఉద్యమకారుడు, గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ముడుసు నరసింహకు పిత వియోగం కలిగింది. ముడుసు నరసింహ తండ్రి ముడుసు వెంకటయ్య (వెంకటరత్నం) అనారోగ్యంతో నగరంలోని ఎంజీఎం హాస్పిటల్ లో మతి చెందారు. బుధవారం వెంకటయ్య అంత్యక్రియలు ఆయన స్వగ్రామమైన మరిపెడ (బంగ్లా) మండలం అబ్బాయిపాలెంలో జరిగాయి. వెంకటయ్య మతదేహానికి బుధవారం అబ్బాయిపాలెం లోని టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడప మహేష్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కేతిరి రాజశేఖర్, కొత్తపెల్లి యాదగిరి, ఈర్ల రాజేందర్ జంగం రాజు, పసులాది మల్లయ్య, కొంగర సుదర్శన్, మచ్చర్ల స్టాలిన్, నాయిని కష్ణ, ఆకుల రవీందర్, విజయ, సమ్మక్క, తదితరులు వెంకటయ్య మతదేహాన్ని సందర్శించి పూలమాలు వేసి నివాళులు అర్పించారు 14వ డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహ తండ్రి ముడుసు వెంకటయ్య మృతి పట్ల వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరు రమేష్ సంతాపం వ్యక్తం చేశారు. వెంకటయ్య మతి బాధాకరమైన ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని కోరారు.

నిమజ్జనోత్సవంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలి: ఏసీపీ



నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్‌పర్తి పోలీసు స్టేషన్ పరిధిలో నిర్వహిస్తున్న వినాయక నిమర్జనోత్సవ వేడుకలలో పోలీసు యాంత్రంగా అప్రమత్తంగా వ్యహరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని కాజీపేట ఏసీపీ డేవిడ్‌రాజ్ అన్నారు. మండల కేంద్రం హసన్‌పర్తి పెద్ద చెరువు కట్ట మినీ ట్యాంక్ బండ్ ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన వినాయక నిమర్జనోత్సవ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. వినాయకుడి నిమర్జనోత్సవంలో భాగంగా క్రేన్ ద్వారా వినాయకుడి విగ్రహాన్ని చెరువులో నిమర్జనం చేసే పనితీరును ఆయన స్వయంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. నిమర్జన సమయంలో విధులు నిర్వర్తించే ప్రతి ఒక్కరు తమ తమ విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించి నిమర్జనోత్సవాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ప్రతి ఘాట్ వద్ద గజ ఈతగాళ్లు అందుబాటులో ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట తహశీల్దారు చల్ల ప్రసాద్, ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి, ఎంపీడీఓ రామక్రిష్ణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు ప్రణయ్‌కుమార్, కుమారస్వామి, సబ్ ఇన్‌స్పెక్టర్ సురేష్, డివిజన్ ఏఈ దొడ్డపాటి హరికుమార్, సానిటరి ఇన్‌స్పెక్టర్ భాషానాయక్, హెల్త్ సిబ్బంది కందుకూరి సంతోష్, ఇంద్రసేనారెడ్డి, వెంకన్న, సర్వేయర్ ఎర్రప్రగడ, వీఆర్ఏ అక్షయ, మత్స్య శాఖ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

నిమజ్జన ప్రాంతాలను సందర్శించిన సీపీ



నవతెలంగాణ-డెస్క్

గణపతి నిమజ్జనోత్సవం కార్యక్రమంలో భాగంగా నిమజ్జనం జరిగే చెరువులను వరంగల్ సీఎపీపీ రంగనాథ్ అధికారులతో కలిసి బుధవారం నిమజ్జన ప్రాంతాలను పరిశీలించి ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నిమజ్జన కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈసందర్భంగా అధికారులకు సిబ్బందికి తగు సూచనలు చేశారు. సీపీ వెంట పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఈ కేవైసీ తప్పనిసరి చేయించుకోవాలి

తహసీల్దార్ వెంకటస్వామి

నవతెలంగాణ-పర్వతగిరి

రేషన్ కార్డు లోని ప్రతీ సభ్యుడు తాజాగా ఈ కేవైసి తప్పనిసరి చేయించుకోవాలని పర్వతగిరి తహసీల్దార్ టి.వెంకటస్వామి తెలిపారు. బుధవారం ఆయనను నవతెలంగాణ వివరణ కోరగా ఈసందర్భంగా తహసీల్దార్ తెలిపారు. రేషన్ కార్డులో పేరు ఉన్న ప్రతీ సభ్యుడు సమీపంలో వున్న రేషన్ దుకాణానికి వెళ్లి థంబ్ ద్వారా నమోదు చేసుకోవాలని తెలి పారు. ప్రభుత్వం ఇంకా గడువు తేదీని ఖరారు చేయ లేదని, గడువుతేది ప్రకటించేవరకు వేలి ముద్ర తో ప్రతీ ఒక్కరూ ఈ కేవైసి చేయించుకోవాలన్నారు.

బై బై.. గణేశా గణనాధులను చెరువులలో నిమజ్జనం చేసిన ఉత్సవ కమిటీ సభ్యులు

నవతెలంగాణ-శాయంపేట

గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండల పరిధిలోని 24 గ్రామాలలో యువజన సంఘాల ఆధ్వర్యంలో తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న గణనాధులను బుధవారం గ్రామాలలోని స్థానిక చెరువులలో నిమజ్జనం చేసి తుది వీడ్కోలు పలికారు. ప్రత్యేకంగా అలంకరించిన టాటా ఏసీ ట్రాలీలు, ట్రాక్టర్లలో, డీసీఎం వాహనాలలో వినాయక విగ్రహాలను డప్పు చప్పుళ్ళు, మహిళల కోలాటాల మధ్య గ్రామాల్లోని ప్రధాన వీధులలో శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం ఆయా గ్రామాలలోని స్థానిక చెరువులలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఆయా గ్రామాల సర్పంచులు చెరువుల వద్ద విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. చిన్నపిల్లలను చెరువుల వద్దకు రాకుండా మల్టీపర్పస్ సిబ్బంది రక్షణగా ఉన్నారు. నిమజ్జన వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ మల్లేష్, ఎస్సై దేవేందర్ పోలీస్ సిబ్బందితో భద్రత ఏర్పాట్లు చేపట్టారు. శాయంపేటలోని దేవుని చెరువులో, పత్తిపాక ప్రగతి సింగారం గ్రామాల మధ్య చలివాగు బ్రిడ్జి వద్ద నిమజ్జనం ఏర్పాట్లను ఆయా గ్రామాల సర్పంచులు కందగట్ల రవి, పోతు సుమలత రమణారెడ్డి చేపట్టారు.

పీహెచ్‌సీల ఎదుట ఆశా కార్యకర్తల నిరసన

నవతెలంగాణ-భీమదేవరపల్లి

ఆశా కార్యకర్తల సమ్మెలో భాగంగా మూడవరోజు ముల్కనూర్ వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఎదుట బుధవారం తమ నిరసన తెలియజేశారు తమ సమస్యలు పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు ఆశా కార్యకర్తలకు ప్రతినెల కేసుల విషయంలో టార్గెట్ పెట్టడాన్ని తొలగించాలన్నారు తక్కువ వేతనం ఎక్కువ పని భారంతో మానసిక వేదనకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు ఫిక్సుడు వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ముల్కనూర్ వంగర పిహెచ్సి ల పరిధి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

నవతెలంగాణ-భీమదేవరపల్లి

అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అజ్మీర భిక్షపతి అన్నారు మండల కేంద్రం భీమదేవరపల్లి లో అంగన్వాడీల సమ్మెలో భాగంగా 17వ రోజు నిరసన దీక్షలు కొనసాగాయి మండల వ్యవసాయ కార్మిక సంఘం బుధవారం సంఘీభావం తెలిపారు ఈసందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదన్నారు తెలంగాణ ఉద్యమంలో అంగన్వాడీల పాత్ర ఉన్నదని విషయాన్ని ప్రభుత్వం మరిచి పోయిందన్నారు రిటర్మెంట్ బెనిఫిట్స్ కల్పిస్తూ వేతనాలు 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ సిఐటియు నాయకులు జమున శోభ అరుణ శోభారాణి నిర్మల వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు సన్నిళ్ళ కొమురయ్య లోకిని భాగ్య బొల్లి సమ్మక్క లోకిని రమా పాల్గొన్నారు.

కొండ లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి వేడుకలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హనుమకొండలోని గ్రంథాలయ సంస్థ నందు తెలంగాణ రాష్ట్ర మూడు తరాల ఉద్యమ నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి సందర్భంగా బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ అజీజ్ ఖాన్ వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కే శశిజా దేవి , ఖోఖో అసోసియేషన్ సెక్రటరీ శ్యామ్ ప్రసాద్, నెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కందుల సృజన్ కాంత్, జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ లైబ్రేరియన్ పురుషోత్తం రాజు జూనియర్ అసిస్టెంట్స్ సంతోష్ కుమార్ కుమార స్వామి రాజేష్ గ్రంథ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

ఈ కేవైసీ చేయించుకోవాలి: తహసీల్దార్ మాధవి

నవతెలంగాణ-కమలాపూర్



రేషన్ కార్డులు ఈ కేవైసీ చేయించుకోవాలని తాసిల్దార్ మాధవి బుధవారం అన్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాధవి మాట్లాడుతూ అక్టోబర్ చివరి వరకు సమయం ఉన్నందున , రేషన్ కార్డు వినియోగదారులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. ప్రస్తుత సమయంలో పిల్లలను హాస్టల్లో ఉన్నవారిని, రెసిడెన్షియల్ స్కూల్లో చదువుకున్న వాళ్ళని, తొందరగా ఈ కేవైసీ చేయించుకోవాలని వారి తల్లిదండ్రులు హాస్టళ్లకు వెళ్లాల్సిన అవసరం లేదని మనకు అక్టోబర్ చివరి వారం వరకు సమయం ఉన్నందున స్కూల్ పిల్లలకు , వివిధ జిల్లాలలో ఉన్నవారు దసరా సెలవులలో ఈ కేవైసీ చేయించుకోవాలని సూచించారు.

కేరళ ప్రభుత్వం చెల్లిస్తున్నట్లు రూ.600 చెల్లించాలి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ నేతృత్వంలో గత ఎనిమిది రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న మధ్యాహ్న భోజన వంట కార్మికులు ప్రభుత్వాన్ని తమ కోరికలు నెరవేర్చాలని చెప్పి బుధవారం రోజున హనుమకొండలోని ఏకశిల పార్క్ దగ్గర నిర్వహించిన నిరసన దీక్షకు మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ధర్మల రామ్మూర్తి అధ్యక్షత వహించగా నేదునూరి జ్యోతి ఎస్ఎఫ్ఐడబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హాజరై మాట్లాడుతూ కేరళ ప్రభుత్వం చెల్లిస్తున్నట్లు రోజుకు 600 రూపాయలు చెల్లించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ 3000 రూపాయలు వెంటనే అందజేసి వంట కార్మికుల్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధులు వాళ్ల యొక్క జీతాలు లక్షల్లో పెంచుకున్నారని కానీ అనేక స్కీములలో పనిచేస్తున్నటువంటి కార్మికులకు మాత్రం కనీస వేతనాలు ఇవ్వకపోవడం కార్మికుల యొక్క శ్రమ దోపిడీ చేయడమేనని ధ్వజమెత్తినారు ఇప్పటికైనా కార్మికుల యొక్క శ్రమ శక్తికి తగిన ప్రతిఫలాన్ని అందజేసి శ్రమ దోపిడిని అరికట్టాలని లేనియెడల రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వానికి కార్మిక వర్గం బుద్ధి చెప్పక తప్పదని హెచ్చరించారు హనుమకొండ జిల్లా మధ్యాహ్న భోజన ఉపద్య క్షురాలు గడ్డం లలిత నైనల విజయ కవిత,రమ అయిలయ్య జంగం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి స్ఫూర్తి ప్రదాత లక్ష్మణ్ బాపూజీ

ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

నవతెలంగాణ-సుబేదారి

తొలిదశ,మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి స్ఫూర్తి ప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజీ అని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో,నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో అత్యంత చురుకుగా పాల్గొన్న మూడు తరాల ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతిని పురస్కరించుకుని హనుమకొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆ మహనీయుని చిత్రపటానికి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసమావేశంలో చీఫ్ విప్ గారు మాట్లాడుతూ 1969వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి అండగా దీక్షను చేయడమే కాకుండా తన మంత్రి పదవిని తణప్రాయంగా వదిలేసి ఉద్యమానికి అండగా నిలిచిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేసుకున్నారు. నేటి హుస్సేన్ సాగర్ ఒడ్డున ఆయన ఆనాడు జలదశ్యం పేరుతో నివాసం ఏర్పాటు చేసుకుని ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ జలదశ్యంలోనే పురుడుపోసుకున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఆ మహనీయుని ఆశయాలను కొనసాగిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన పేరిట హర్టికల్చర్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.హనుమకొండ జిల్లా కేంద్రంలో ఆ మహనీయుని పేరిట బీసీ సంక్షేమ భవనం ,ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని బీసీ సంఘాలు కోరుతున్నందున ఆ దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ను కోరారు. అతి సామాన్య కుటుంబం నుండి ఎదిగిన మహోన్నత వ్యక్తిత్వం



బాపూజీది అని కొనియాడారు. సహకార వ్యవస్థ బలోపేతం చేసి వెనకబడిన వర్గాల అభ్యున్నతికి కషిచేసిన మహనీయుడు లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. బాపూజీ స్ఫూర్తితో బిసిల అభ్యున్నతికి కేసీఆర్ గారి ప్రభుత్వం కషి చేస్తుంది అన్నారు. కోకాపేట్లో రెండున్నర ఎకరాలు, 5కోట్లతో పద్మశాలి ఆత్మగౌరవ భవనం నిర్మాణం ,హాండ్లూమ్, టెక్స్ టైల్ డిపార్టుమెంటుకు 338కోట్లు కేటాయించిన ఘనత తెలంగాణ ప్రభుత్వం దే అన్నారు. రెండు కార్పోరేషన్లు, 11 ఫెడరేషన్ల ద్వారా బిసిలకు అండగా ఆర్థిక భరోసా అందిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్, కుడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్,జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి, కార్పొరేటర్లు ఏనుగుల మానస రాంప్రసాద్, పలు కుల సంఘాల నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజులను అవమానపరిచిన బీఆర్ఎస్ పతనం తప్పదు

మత్స్యశాఖ చైర్మన్ బయ్యు తిరుపతి



నవతెలంగాణ-ఆత్మకూర్

ముదిరాజుల ఓట్లతో అందలమెక్కిన ముఖ్యమంత్రి కేసిఆర్ దురంకారంతో అసెంబ్లీ సీట్లలో ముదిరాజులకు ఒక్క సీటు ఇవ్వకుండా అవమానపరిచిన టిఆర్ఎస్ ప్రభుత్వానికి పతనం తప్పదని మత్స్యశాఖ చైర్మన్ బయ్య తిరుపతి హెచ్చరించారు. బుధవారం ఆత్మకూర్ మండల కేంద్రంలోని మత్స్యశాఖ కార్యాలయంలో అక్టోబర్ 1న జరిగే ముదిరాజ్ సింహ గర్జన కరపత్రాన్ని ముదిరాజ్ కులస్తులు, ఉద్యోగస్తులతో కలిసి ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గానికి 30వేల పైచిలుకు ఓట్లు ఉన్నా ముదిరాజులకు ఒక్క అసెంబ్లీ ఎమ్మెల్యే సీటు కేటాయించకుండా అవమానపరిచిన కేసీఆర్ రాబోయే ఎన్నికల్లో ముదిరాజులు ఏకతాటిపై ఐక్యంగా ఉండి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేస్తామని శపథం చేశారు. ముదిరాజ్ కులస్తుల సత్తా ఏమిటో పరకాల గడ్డపై చూపిస్తామని అందుకు ముదిరాజ్ కులస్తుల పార్టీలకు అతీతంగా భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. పార్టీల ముఖ్యం కాదు మనల్ని అవమానపరిచిన బీఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేయడమే ముఖ్యమని అందుకు ముదిరాజులందరూ ఏకతాటిపై రావాలని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా ముదిరాజులకు అందించక పోవడంతో అటు ఉద్యోగాలు లేక స్వయం ఉపాధి పథకాలు లేక ఈ ప్రభుత్వంలో ఇబ్బందులకు గురవుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బయ్యు పైడి కళ్యాణ్,ప్రధాన కార్యదర్శి కుక్కల రఘు,గుండెబోయిన రమేష్,శ్యామ్,భాషబోయిన సాగర్, అశోక్,గండిరాజు,బయ్యు రాజు పెద్ద ఎత్తున ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్దే ప్రధాన లక్ష్యం: ఎమ్మెల్యే ఆరూరి



పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోనీ డివిజన్ల అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులు కేటాయిస్తున్నట్లు బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ తెలిపారు.గ్రేటర్ వరంగల్ 55వ డివిజన్ పరిధిలోని భీమారం, కోమటిపల్లితో పాటు పలు కాలనీలో 10కోట్ల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్లు, సైడ్ డ్రైన్లు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణ పనులకుఎమ్మెల్యే అరూరి రమేష్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని విలీన గ్రామాలు, కాలనీల అభివృద్ధికి అధిక మొత్తంలో నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివద్ధి చేయడమే కాకుండా ప్రతీ గడపకు సంక్షేమ పథకాలను అందించేందుకు కషి చేస్తున్నాని పేర్కొన్నారు. అభివృద్ధి విషయంలో ఎక్కడా వెనకడుగు వేయకుండా ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే ధ్యేయంగా పని చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా ప్రజా సంక్షేమ కార్యక్రమాలను మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అమలు చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు, డివిజన్ ప్రెసిడెంట్ అటికం రవీందర్, రెడ్డి సంఘం జిల్లా జేఏసీ కన్వీనర్, కమిటీ సభ్యులు టి ఆర్ కె రెడ్డి, సాయి, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా కలల ద్వారా మానవత్వాన్ని ప్రబోధించాలి

సీఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ప్రజానాట్యమండలి జిల్లా విస్తతస్థాయి సమావేశం చేడ రమేష్ అధ్యక్షతన బుధవారం రోజున హనుమకొండ రాంనగర్ కార్యాలయం లో జరిగింది ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బోట్ల చక్రపాణి పిఎన్ఎం జిల్లా కార్యదర్శి నూటకి కుమారస్వామి ఉపాధ్యక్షులు కృష్ణలు పాల్గొన్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి బోట్ల చక్రపాణి మాట్లాడుతూ మత సామరస్యాన్ని కాపాడాలంటూ అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా పాటల పోటీలు నిర్వహించాలని అదేవిధంగా దేశ స్వాతంత్రంలో పాల్గొన్న మహానుభావుల గురించి గాంధీజీ సంస్కరించిన మతసామరస్యం గురించి అభ్యుదయమైన పాటల పోటీలను నిర్వహించాలన్నారు అదేవిధంగా ప్రజా కళలను తీర్చిదిద్దాలని ప్రజల్లో ఉన్నటువంటి కలలను ప్రజా సంస్కతిని కాపాడాలని పిలుపునిచ్చారు ఈ దేశంలో మత సామరస్యానికి బదులుగా కేంద్రంలోని పాలకులు విద్వేష రాజకీయాలు నడుపుతున్నారని ప్రజా కలల ద్వారా మానవత్వాన్ని ప్రబోధించాలని కోరుతూ నరేంద్ర మోడీ ప్రజా వ్యతిరేక విధానాలు పై ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో కడారి సుదర్శన్ , తుపాకుల సుధాకర్, సాంబయ్య ,సారంగపాణి, ఈ రమేష్ ,జే ఆనంద్ ,పి అనురాధ ,బి రాధ ,వి వాణిలతోపాటు దాదాపు 80 మంది కళాకారులు పాల్గొన్నారు.

గవర్నర్ బీజేపీ ఏజెంట్‌గా వ్యవహరిస్తోంది

తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకిని రాజు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించాల్సిన గవర్నర్ బీజేపీ ఏజెంట్ గా నడుచుకుంటోందని తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకిని రాజు అన్నారు. సీఎం కెసిఆర్ ఎరుకల కులానికి చెందిన కుర్ర సత్యనారాయణ ను ఎమ్మెల్సీగా ఎంపిక చేస్తే దాన్ని గవర్నర్ తిరస్కరించాదాన్ని నిరసిస్తూ బుధవారం హన్మకొండలోని అంబేద్కర్ విగ్రహం పూల మాలలు వేసి తెలంగాణ ఎరుకల సంఘం నాయకులు చేశారు. గవర్నర్ కు, బీజేపీ కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కుర్ర సత్యనారాయణ గతంలో ఎమ్మెల్యే, సామజిక సేవ కార్యక్రమాలు చేపట్టరాణి, దీన్ని గుర్తించి కెసిఆర్ ఎమ్మెల్సీ పదవి కి ఎంపిక చేస్తే బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర పర్యటన శాఖ మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర మాజీ అధ్యక్షులు,కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ లు కుట్ర పన్ని గవర్నర్ తో కుర్ర సత్యనారాయణ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాన్ని తిరస్కరించారాని ఆరోపించారు. ఆదివాసీ గిరిజనులు ఏడగకుండా ఉక్కు పాదం తో బీజేపీ అణచివేస్తోందని ధ్వజమెత్తరు. ఆదివాసీ గిరిజన తెగకు చెందిన ఎమ్మెల్సీ పదవిని బీ ఆర్ ఎస్ పార్టీ ఇస్తే బీజేపీ జీర్ణించుకోకపోవడం దుర్మార్గమని దుయ్య బట్టారు. ఇప్పటికైనా బీజేపీ నేతలు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు గవర్నర్ ను ఒప్పించి కుర్ర సత్యనారాయణ ఎమ్మెల్సీ ఏమోదింపజేయాలనీ, లేని యెడల బీజేపీ కి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చెప్పడుతామని హెచ్చరించారు. ఈ నిరసన ప్రదర్శనలో తెలంగాణ ఎరుకల సంఘం జిల్లా, రాష్ట్ర నాయకులు మానుపటి రమేష్, రఘు, మొకిని చందర్, పులిచేరి చంద్రయ్య, సురేందర్, సదానందం, శ్రీనివాస్, పూర్ణ చందర్, మానుపటి ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీపరులకు కాంగ్రెస్‌లో బంగారు భవిష్యత్తు

అధికార పార్టీ ఎమ్మెల్యే దౌర్జన్యాలు చేస్తున్నా ఎదుర్కొంటున్నావు

నీకు నేను అండగా ఉంటా..

ములుగు ఎమ్మెల్యే ధనసరి సీతక్క

నవతెలంగాణ-ఆత్మకూర్

అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు దోచుకుంటుంటే ప్రజలే నీ కుటుంబం అని నిజాయితీగా అభివద్ధి చేసిన సర్పంచ్ పర్వతగిరి రాజు పై దౌర్జన్యాలు,ఒత్తిల్లు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ జాతీయ కమిటీ మెంబర్ ఎమ్మెల్యే ధనసరి సీతక్క హెచ్చరించారు.బుధవారం ములుగు ఎమ్మెల్యే కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహీత ఆత్మకూర్ సర్పంచ్ పర్వతగిరి రాజు,తెలంగాణ ఇంటి వ్యాచుల్ ఫోరం స్టేట్ ప్రెసిడెంట్ రిటైర్డ్ ప్రొఫెసర్ మంద అశోక్ కుమార్ తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామాన్ని ఆదర్శంగా అభివృద్ధి చేస్తుంటే ఎమ్మెల్యే అండతో అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు అక్రమ కేసులు పెట్టిస్తూ అభివద్ధిని అడ్డుకుంటున్నారని సర్పంచ్ పర్వతగిరి రాజు ఎమ్మెల్యే సీతక్క కు వివరించారు. ఎమ్మెల్యే సీతక్క సర్పంచ్ రాజును శాలువాతో సన్మానించి నీకు నేను అండగా ఉంటా నీవు అధైర్య పడవద్దు రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే నీకు



బంగారు భవిష్యత్తు ఉంటుందని భరోసానిచ్చారు.నీలాంటి నీతి నిజాయితీపరుడు పరకాల నియోజకవర్గం ప్రజలకు ఎంతో అవసరమని..ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కాంట్రాక్టులతో ప్రజల సొమ్మును దోచుకున్నారని, అవినీతి,అక్రమాలు పెరిగిపోయాయని వాటిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం,ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అడ్రస్ లేకుండా పోతాడని సీతక్క రాజు కు ధైర్యం చెప్పారు.

యూనియన్ బ్యాంక్ సేవలపై రైతులకు అవగాహన

వేలేరులో బ్రాంచ్ ప్రారంభించాలని వినతి

నవతెలంగాణ-వేలేరు



యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలపై రైతులకు అవగాహన సదస్సును మండల కేంద్రం వేలేరు లోని రెడ్డి కమ్యూనిటీ హాల్లో బుధవారం నిర్వహించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కాజీపేట బ్రాంచ్ మేనేజర్ చిలుక సురేష్ బాబు ఆధ్వర్యంలో జరిగిన రైతు మేళా కు ముఖ్యఅతిథిగా డిజిఎం పలుగుల సత్యం, నోడల్ ఆఫీసర్ జీవన్ కుమార్, ఆర్డీఓ జ్ఞానేశ్వర్, రామ్ రెడ్డి మాట్లాడుతూ....యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేశంలోనే ఐదవ అతిపెద్ద బ్యాంకుగా నిలిచిందని తెలియజేశారు. రైతు మేళ అంటే క్రాప్ లోన్ మాత్రమే కాదని బంగారు ఆభరణాలపై కోటి రూపాయల వరకు రుణం, చదువు రుణం, ఇతరత్రా వ్యాపార రుణాలు చౌకైన వడ్డీరేట్లతో రైతులు పొందగలరని వివరించారు. బ్యాంకులో ఖాతా ఉన్న లేకున్నా బంగారు ఆభరణాలపై లోన్ 15 నిమిషాల్లో ఇవ్వబడుతుందని హామీ ఇచ్చారు. గ్రామం నుండి కాజీపేట్ వెళ్లేందుకు రవాణా సౌకర్యం ఇబ్బందిగా ఉన్న కారణంగా గ్రామ రైతులు, ప్రజలు సర్పంచ్ కాయిత మాధవ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రం వేలేరులో యూనియన్ బ్యాంక్ శాఖ నెలకొల్పాలని డీజీఎం పలుగుల సత్యం కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిజిఎం మాట్లాడుతూ త్వరలోనే శాఖ ప్రారంభించేందుకు కషి చేస్తానని అన్నారు. కార్యక్రమం విజయవంతం చేయడంలో కృషి చేసిన వెన్నం సంతోష్ రెడ్డికి బ్యాంక్ అధికారులు, పలువురు అభినందించారు. కార్యక్రమంలో మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు వేలేరు గ్రామ సర్పంచ్ మాధవరెడ్డి, మల్లికుదుర్ల సర్పంచ్ గోదల రాజిరెడ్డి, ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్, రెడ్డి సంఘం అధ్యక్షులు పిన్నింటి తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులు కుంద్రు దేవిరెడ్డి, వడ్లకొండ రమేష్ పలువురు రైతులు పాల్గొన్నారు.

పంచరాయి భూసమస్య పరిష్కారానికి స్పందించిన ఎమ్మెల్యే గండ్ర



భూమి పత్రాలను ఆర్డిఓ కు అందజేసిన రైతులు

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కొప్పుల గ్రామంలోని పంచరాయి భూముల సమస్య పరిష్కారానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి స్పందించారు. పరకాల ఆర్డిఓ శ్రీనివాస్ తో మాట్లాడి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. కొప్పుల గ్రామంలో 64 ఎకరాల పంచరాయి భూమి ఉండగా, 150 మంది రైతులు గత కొన్ని సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్నారు. వారికి భూమి పట్టాలు జారీ కాలేదు. ఈ విషయాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి దష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే పరకాల ఆర్డిఓ శ్రీనివాస్ తో మాట్లాడి భూ సమస్యను పరిష్కరించి రైతులకు పట్టాలు అందించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బుధవారం ఎంపీటీసీ మేకల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సామల మధుసూదన్, వార్డు సభ్యులు గుర్రం సుధాకర్, గ్రామ రైతులను వారి భూములకు సంబంధించిన పత్రాలను ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ శ్రీనివాస్ కు సమర్పించారు. అతి త్వరలోనే పంచరాయి భూమి సమస్యను పరిష్కరించి పట్టా పాస్ పుస్తకాలను జారీ చేసి రైతులకు అందజేస్తానని ఆర్డిఓ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యే గండ్రకు కృతజ్ఞతలు తెలియజేశారు.

గీతా కార్మికులకు రూ.10 లక్షలు గౌడ బంధు ఇవ్వాలి

నవతెలంగాణ-ఆత్మకూర్

బిఆర్ఎస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే గౌడ గీత కార్మికుల కుటుంబాలకు వెంటనే గౌడ బంధు గౌడుల ఆగ్రహానికి గురికాక తప్పదని గుమ్మడి జిల్లా గౌడ జేఏసీ చైర్మన్ చిర్ర రాజు గౌడ్ హెచ్చరించారు. బుధవారం ఆత్మకూరు మండలంలోని వలు గ్రామాలలో గోప్ప అధ్యక్షులు పొగాకుల సంతోష్ గౌడ్ ఆధ్వర్యంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం చిర్ర రాజు మాట్లాడుతూ గౌడ కులస్తులకు గౌడ బంధు తో పాటు, ఉమ్మడి జిల్లాలో రెండు సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పథకాలు అందిస్తామని మాయ మాటలు చెప్పి మోసం చేసింది తప్ప అందించింది లేదన్నారు. గౌడ బంధు పథకంలో 10 లక్షల రూపాయలు అందించి,10 వేల కోట్లతో గౌడ కార్పొరేషన్ ఏర్పాటు చేసి కార్పొరేట్ విద్యను అందించాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన గీత కార్మికుల పది లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.గౌడ సొసైటీకి 5 ఎకరాల భూమిని అందించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో వరంగల్ ఉమ్మడి జిల్లా జేఏసీ వైస్ చేర్మెన్ ఆముదాలపెల్లి మల్లేశం,కో కన్వీనర్ సాల్తీ కిరణ్, కోర్డినేటర్ మార్క సునీల్,ప్రధాన కార్యదర్శి పడాల భాస్కర్,పిఏసిఎస్ చైర్మన్ రవీందర్,ఆటో యూనియన్ అధ్యక్షుడు పొగాకుల రాజు,మండల నాయకులు బూర సతీష్, కోడూరి హేమంత్,అఖిల్ కష్ణమూర్తి, అనిల్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

అభయాంజనేయస్వామి దేవస్థానంలో లడ్డు వేలం



వేలం పాటలో లడ్డును దక్కించుకున్న ప్రముఖ వ్యాపార వేత్తలు



నవతెలంగాణ-డెస్క్

హనుమకొండ హంటర్‌రోడ్డు అభయాజనేయకాలనీలో గల అభయాంజనేయస్వామి దేవస్థానంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు బుధవారంతో ఘనంగా ముగిశాయి. ఈసందర్భంగా జరిగిన లడ్డు వేలం పాటలో ప్రముఖ వ్యాపారవేత్తలు మార్త రాజేందర్-రాణి దంపతులు వేలం పాటలో పాల్గొని రూ.59 వేల 999 ధరకు పాడి పెద్ద లడ్డును కైవసం చేసుకున్నారు.. అదేవిధంగా మరొక ప్రముఖ వ్యాపార వేత్త గాదె రాజేందర్-అరుణ దంపతులు కూడా లడ్డు వేలం పాటలో పాల్గొని రూ.46 వేల 999 ధరను పాడి చిన్న లడ్డును కైవసం చేసుకున్నారు. లడ్డు వేలంపాటలో అత్యధిక ధర పలికి కైవసం చేసుకున్నందుకు మార్త రాజేందర్-రాణి, గాదె రాజేందర్-అరుణ దంపతులను నవరాత్రి ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, కాలనీకమిటీ సభ్యులు, కాలనీవాసులు అభినందించి ఘనంగా సన్మానించారు. అనంతరం గణపతి నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

వెళ్లిరా గణపయ్యా.. మళ్ళీ రావయ్యా..

ఎస్సై హరిత పర్యవేక్షణలో ప్రశాంతంగా నిమజ్జన వేడుకలు

నవతెలంగాణ-వేలేరు

నవరాత్రులు పూజలు అందుకున్న గణనాథులు బుధవారం గంగమ్మ ఒడికి చేరుకున్నారు. అత్యంత భక్తి శ్రద్ధలతో వాడవాడలా పూజలు అందుకున్న గణపయ్యను కమిటీలు సభ్యులు ఉత్సాహంగా ఊరేగించారు. శోభాయమానంగా గణనాథులు గ్రామ పురవీధుల్లో భక్తులను కనువిందు చేశాయి. గణపతులు ఒకటి తర్వాత ఒకటి చెరువుల వద్ద కన్నుల పండుగగా నిమజ్జనం అయ్యాయి. వేలేరు ఎస్ఐ డి హరిత పర్యవేక్షణలో పోలీస్ సిబ్బంది పకడ్బందీ ఏర్పాట్లు చేయగా గణేష్ ఉత్సవ కమిటీలు తమ గణనాధుని విగ్రహాలను శోభాయాత్ర అనంతరం నిమజ్జనం చేశారు. నిమజ్జన వేడుకల్లో ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



గౌడ గర్జన పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కమలాపూర్

హనుమకొండలో అక్టోబర్ 1 తేదీనాడు నిర్వహించే గౌడ గర్జన వాల్ పోస్టర్లను, గౌడ సంఘాల జేఏసీ జిల్లా సెక్రటరీ సాగర్ ఆవిష్కరించారు. బుధవారం మండలంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో గౌడ గర్జన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా జేఏసీ సెక్రెటరీ సాగర్ మాట్లాడుతూ, గౌడ కులస్తుల డిమాండ్లను ప్రభుత్వాలకు తెలుపుటకు సభను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గౌడ గర్జన సభకు మండలంలోని గౌడ కులస్తులు స్వచ్ఛందంగా హాజరై సభను విజయవంతం చేయాలని గౌడ సంఘం నేతలను కోరారు. . ఈ కార్యక్రమంలో కమలాపూర్ గౌడ సంఘం అధ్యక్షులు జేరిపోతుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కొమురయ్య సభ్యులు సతీష్, దేవేందర్, పరశురాములు,మల్లేష్, వీర గౌడ్, రవి, రాజేష్, బిక్షపతి, అశోక్, మరియు గౌడన్నలు తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ హెల్త్ మిషన్ క్రాంట్రాక్టు ప్రతిపాదికన అర్హులకు ఉద్యోగ అవకాశం

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ డయాగ్నోస్టిక్ టిహబ్ నందు ఖాళీగా ఉన్నటువంటి మైక్రో బయాలజిస్ట్, ఫార్మసిస్ట్ పోస్టులకు నేషనల్ హెల్త్ మిషన్ క్రింద కాంట్రాక్టు ప్రతిపాదికన మైక్రోబయాలజిస్ట్, ఫార్మసిస్ట్ ఒక్కొక్క పోస్టునకు యం.డి. (మైక్రోబయాలజీ), బి ఫార్మసీ / డి ఫార్మసీ అర్హతలుకలిగిన అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు గవర్నమెంట్ హాస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు అక్టోబర్ 10న రోజున ఉదయం 11.00 గంటలకు తమ సర్టిఫికెట్ కాపీలతో వాక్-ఇన్ ఇంటర్వ్యూకు సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, మహబూబాబాద్, కార్యాలయం నందు హాజరు కాగలరని పేర్కొన్నారు. ఇందులో సెలెక్ట్ అయిన అభ్యర్థులకు మైక్రోబయాలజిస్ట్ నకు లక్ష రూపాయలు, ఫార్మసిస్టునకు 17వేల రూపాయలను నెలవారి వేతనంగా చెల్లించడం జరుగుతుందని తెలిపారు.

చెత్తను వేరు చేసి అందించాలి : మున్సిపల్ కమిషనర్ సరస్వతి

నవతెలంగాణ-తొర్రూరు



స్వచ్ఛత హీ సేవలో భాగంగా బుధవారం వికాస్ స్కూల్‌కు సంబంధించిన విద్యార్థిని విద్యార్థులకు కంపోస్ట్ డిఆర్‌సిసికి సంబంధించిన యూనిట్‌ను విద్యార్థులు క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా రోడ్డుపై రాలిన ఆకులను కంపోస్ట్ ఎరువు తయారు చేయడం పై అవగాహన కల్పించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ప్రతీ ఇంటి నుంచి బయటకు వచ్చే చెత్తను తడి, పొడి చెత్తగా వేరుచేసి మున్సిపాలిటీ వాహనాలకు అందించాలన్నారు. కంపోస్ట్ ఎరువుల తయారీ షెడ్‌ను విద్యార్థులు తమ తల్లులకు తడి, పొడి చెత్తను వేరు చేసేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కట్టాస్వామి, హెల్త్ అసిస్టెంట్ రాజు, కిరణ్, దేవేందర్, వెంకన్న, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఢిల్లీకి చేరుకున్న కాంగ్రెస్ రాజకీయం

అక్కడే మకాం వేసిన జనగామ నేతలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఎన్నికలు సమీపిస్తున్న ప్రస్తుత తరుణంలో రాజకీయాలు రోజు రోజుకు వేడెక్కుతున్నాయి. ప్రాంతీయ పార్టీల నాయకులు రాష్ట్ర స్థాయిలో పైరవీలు చేసుకుంటుండగా జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ స్థానిక రాజకీయం దేశ రాజధానికి చేరుకుంది. రెండు రోజుల క్రితం ఇక్కడి నాయకులు వారి వారి అధినాయకులను కలిసి ప్రసన్నం చేసుకునేందుకు ఢిల్లీ విమానాలను ఎక్కేశారు. ఇప్పటికే నేనంటే నేనంటూ స్థానికంగా తారా స్థాయిలో ప్రచారం చేసుకుంటున్న నాయకులు ఇప్పుడు దేశ రాజధాని బాట పట్టారు. అధిష్టానం వద్ద తాడో పేడో తేల్చుకునేందుకు ఇరువురు నేతలు సిద్ధమైనట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది.

మాజీ మంత్రి, టిపిసిసి మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య మంగళవారం ఉదయం ఢిల్లీ వెళ్ళగా, మాజీ శాసన సభ్యులు, పిసిసి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కూడా అదే రోజు సాయంత్రం దేశ రాజధానికి పయనమయ్యారు. వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ టికెట్ల కేటాయింపు కోసం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఏర్పాటు చేసిన స్క్రీనింగ్ కమిటీ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి వైపే మొగ్గు చూపుతున్నట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది. డిసిసి అధ్యక్ష ప్రకటన తరువాత కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు సమసిపోతోందని కార్యకర్తలు భావించగా ప్రస్తుతం కొంత అందుకు విరుద్ధంగా జరుగుతోంది. పార్టీ నేతలంతా ఒకే తాటిపైకి రాలేకపోతున్నారనేది వాస్తవం. మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్యకు, మాజీ శాసన సభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి అసలు పొసగడం లేదు.

వేరు వేరు కుంపట్లే..?

డిసిసి ప్రకటనకు ముందు జనగామనియోజకవర్గంలో పార్టీ పరంగా మూడు నాయకత్వాలుండేవి. జంగా రాఘవరెడ్డి, పొన్నాల లక్ష్మయ్య, కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిల శిబిరాలు ఆయా వర్గాలకు నాయకత్వం వహిస్తుండేవి. జంగా వరంగల్‌కు వెళ్ళిపోవడంతో పొన్నాల, కొమ్మూరి రెండు వర్గాలు వేరు వేరుగా కార్యాలయాలను ఏర్పాటు చేసుకొని కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. పార్టీ జిల్లా అధ్యక్ష నియామకం విషయంలో కూడా ఇరువురు నేతలు తమ తమ ఆధిపత్యాన్ని చూపించారు. కాని ఎట్టకేలకు మాజీ శాసన సభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని డిసిసి పదవి వరించింది. ఇక అంతా సద్దుమణిగిపోతుందని భావించారు. చాలా మంది నాయకులు, కార్యకర్తలు, మాజీ తాజా ప్రజాప్రతినిధులు కొమ్మూరి బాటపట్టారు. కాని వర్గపోరు అలాగే కొనసాగుతోంది. వేరు వేరుగా కార్యక్రమాలు నిర్వహిస్తుండడంతో కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు.

కమిటీల ప్రకటనతో స్పష్టత వచ్చేనా..?

ఇప్పటి వరకు ఉన్న రాజకీయాలు వేరుగా ఉండేవి. జంగా రాఘవరెడ్డికి, పొన్నాల లక్ష్మయ్యకు వేరు వేరుగా పార్టీ కార్యాలయాలుండేవి. పట్టణ, మండల కమిటీలు కూడా వేరు వేరుగా ఉండేవి. పార్టీ నాయకత్వం ఇచ్చే కార్యక్రమాలను సైతం వేరు వేరుగా నిర్వహిస్తూ ముందుకు సాగే వారు. కొమ్మూరి రంగ ప్రవేశం తో పార్టీ శ్రేణుల్లో కొంత మార్పు వచ్చినప్పటికీ ఇంకా పూర్తి స్థాయిలో నాయకత్వం ఏక తాటిపైకి రావల్సి ఉంది. డిసిసి అధ్యక్షులుగా కొమ్మూరిని నియమించడంతో కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేసినప్పటికీ పార్టీలో అనుకున్నంత అనుకూల వాతావరణం లేకుండా పోతోంది. డిసిసి అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత మండల, పట్టణ, యూత్, మహిళ కమిటలతో పాటు అనుబంధ సంఘాల కమిటీలను నియమిస్తారని అంతా భావించినా ఇప్పటి వరకు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే



అన్నట్లుగా పరిస్థితి ఉండిపోయింది. ఆయా కమిటీల నియామకంతోనైనా శ్రేణుల్లో నెలకొన్న అయోమయం తగ్గి నాయకత్వం విషయం స్పష్టత వచ్చే అవకాశముందని పరిశీలకులు చెబుతున్నారు.

అధిష్టానం జోక్యం తప్పనిసరి..?

ఇరువురు అధినాయకుల మధ్య సయోధ్య కుదురాలంటే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వమో, జాతీయ నాయకత్వమో ప్రత్యేకంగా శ్రద్ధ పెడితే తప్ప అది సాధ్యం కాదని ద్వితీయ శ్రేణి నాయకులు భావిస్తున్నారు. ఇరువురు కూడా రాజకీయంగా విశేష అనుభవం ఉన్న నేతలే. ఇద్దరు కూడా అంగ బలం, అర్థ బలం ఉన్న నాయకులే. ఎవరికి వారు తగ్గేదెలే అన్నట్లుగా వ్యవహారం నడుస్తోంది. ఢిల్లీలో పార్టీ పెద్దల సమక్షంలో సయోధ్య కుదురాలని కార్యకర్తలు ఎదురు చూస్తున్నారు.

కేసీఆర్, మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-బయ్యారం



సీఎం కేసీఆర్, మంత్రి సత్యవతి రాథోడ్ చిత్రపటాలకు బుధవారం మండల బీఆర్ఎస్ నాయకులు పాలభిషేకం చేశారు. మండలంలోని బయ్యారం నుండి ముత్యాలమ్మ గూడెం వెళ్ళు రహదారికి గతంలో రోడ్డు, బ్రిడ్జి నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయగా పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన రోడ్డుకు మంత్రి సత్యవతి రాథోడ్ 11 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, అదే విధంగా కోటగడ్డ నుండి బయ్యారం వెళ్ళు రహదారికి గతంలో ఒక బ్రిడ్జి కొంత రోడ్డు నిర్మాణం జరిగినప్పటికీ రోడ్డు మధ్యలో ఆగిపోవడంతో గిరిజన సంక్షేమ శాఖ నుండి ఒక కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, టెండర్లు కూడా పూర్తి చేయడం జరిగిందని, నిధులు సరిపోనందున కోటగడ్డ బయ్యారం రోడ్డుకు రెండు కోట్ల 35లక్షల రూపాయలను తిరిగి మంజూరు చేయడం జరిగిందని, ఈ సందర్భంగా సీఎం, మంత్రి సత్యవతి రాథోడ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసినట్లు తెలిపారు. నిధులు మంజూరుకి కృషి చేసిన స్థానిక జెడ్పిటిసి సభ్యురాలు మహబూబాబాద్ జెడ్పీ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోసైటీ చైర్మన్ మూల మధూకర్ రెడ్డి, జిల్లా నాయకులు ఆంగోత్ శ్రీకాంత్ నాయక్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు శైలజ

నవతెలంగాణ-తొర్రూరు



తమ హక్కుల కోసం 17 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తూ జిల్లా కమిటీ పిలుపుమేరకు జిల్లా కేంద్రానికి వెళ్తున్న తరుణంలో అంగన్వాడీ ఉద్యోగులను పోలీసులు అక్రమ అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ తొర్రూరు సెక్టార్ అధ్యక్షురాలు గండి శైలజ విమర్శించారు. బుధవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని అన్నారం రోడ్డు కూడలిలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ తొర్రూరు సెక్టార్ ఆధ్వర్యంలో 17వ రోజు నిరవధిక సమ్మెలో భాగంగా అక్రమ అరెస్టులకు నిరసనగా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా గండి శైలజ మాట్లాడారు. సమ్మెలు చేసి సాధించుకున్న తెలంగాణలో అంగన్వాడీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకుండా, కనీస వేతన చట్ట ప్రకారం వేతనం అందించకుండా ఎన్నో ఇబ్బందులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గురి చేస్తుందని విమర్శించారు. మంగళవారం అంగన్వాడీ ఉద్యోగుల జిల్లా కమిటీ పిలుపు మేరకు జిల్లా కేంద్రానికి వెళ్తున్న తరుణంలో పోలీసులతో అక్రమ అరెస్టులు చేయించడం ఏమిటని ఆమె ప్రశ్నించారు. మా హక్కుల సాధన కోసం నిరవధిక సమ్మె చేస్తుంటే బెదిరింపులకు గురి చేయడమే కాకుండా అక్రమ అరెస్టులు చేయించి భయభ్రాంతులకు గురి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ తీరు మార్చుకోకపోతే ఈ నిరవధిక సమ్మెను మరింత ఉధృతం చేసి ఆందోళన, పోరాటాలు నిర్వహించడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. అంగన్వాడీలు నిర్వహిస్తున్న రాస్తారోకో స్థలానికి స్థానిక ఎస్సై జగదీష్ వచ్చి అంగన్వాడీ ఉద్యోగులకు నచ్చజెప్పి అంగన్వాడీ ఉద్యోగుల రాస్తారోకో విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సుకన్య,శైలజ, లలిత, మంజుల, ఝాన్సీ, సరళ, సాంబ లక్ష్మి, పద్మారాణి, ప్రమీల, మనోదర, సైదాబీ సురేఖ, సంధ్యారాణి, రాజేశ్వరి, రేణుక, రామనరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

బయోమెట్రిక్ విధానం రద్దు చేయాలి

లేబర్ ఆఫీసర్‌కు వినతి

నవతెలంగాణ-మహబూబాబాద్



బయోమెట్రిక్ విధానాన్ని రద్దు చేయాలని, పెండింగ్‌లో ఉన్న క్లైమ్‌లకు నిధులుచెల్లించాలని, బుధవారం మానుకోటలో ఐఎఫ్టియు ఆధ్వర్యంలో కార్మికశాఖ అధికారి రమేష్‌కు వినతి పత్రం సమర్పించినట్లు ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పర్వత కోటేష్, హెచ్ లింగ తెలిపారు. ఈ సందర్భంగా కోటేష్ లింగ మాట్లాడారు. కార్మిక శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, 50 సంవత్సరాలు ఉన్న ప్రతి కార్మికుడికి 6000 చొప్పున పెన్షన్ సౌకర్యం కల్పించాలని,గత మేడే సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష బైకులు ఇస్తామని హామీని నిలబెట్టుకోవాలని,ప్రమాదవశాత్తు మరణానికి 10 లక్షలు, సాధారణ మరణానికి ఐదు లక్షలు ఇవ్వాలని కోరారు.భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో కొత్త లేబర్ కార్డు పొందాలన్నా రెన్యువల్ చేసుకోవాలన్న క్లైమ్‌లు ఆన్ లైన్ చేయుటకు కార్డుదారుడుతో పాటు వారి కూతురు కూడా బయోమెట్రిక్ వేయాలని కొత్త నిబంధన పెట్టారని, ఇది కార్మిక వర్గానికి ప్రాణ సంఘటంగా మారిందని, కార్మికుల వేలిముద్రలు అప్ డేట్ కాకపోవడంతో మీ సేవ వద్ద రోజుల తరబడి వేచి ఉండవలసి వస్తుంది. దీనితో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. బయోమెట్రిక్ అప్ డేట్ కాకపోవడంతో ఆధార్ కేంద్రాల వద్ద కూడా కార్మికులు పరుగులు తీస్తున్నారన్నారు. దీనివలన అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. కొన్ని ప్రాంతాల్లో మీ సేవకు వెళుతున్నప్పుడు తిరిగి ఇంటికి వెళ్లే సందర్భంలో ప్రమాదాలు జరిగాయన్నారు. ఈ విధానంను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎండి జబ్బర్, తెలబోయిన లక్ష్మయ్య, సురేష్, రామ్మూర్తి, లింగన్న, ఉప్పలయ్య, పాపయ్య పాల్గొన్నారు.

ఆశీర్వదించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తా

తెలంగాణ అభివృద్ధి దేశానికే దిక్సూచి

మాజీ ఉప ముఖ్య మంత్రి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

నవతెలంగాణ-జఫర్‌గడ్



సీఎం కేసీఆర్ స్టేషన్‌ఘన్పూర్ నియోజకవర్గంలో మరోసారి గులాబీ జెండా ఎగరవేయాలని, నాపై నమ్మకంతో స్టేషన్ఘన్ నియోజకవర్గ అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థిగా నియమించినందుకు, ఆశీర్వదించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని మాజీ ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రామాలయం ఆవరణంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం కుల్ల మోహన్ రావు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇతర పార్టీ నాయకులు సుమారు వందమంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి మాట్లాడుతూ బిజెపి పార్టీ పేపర్లకే పరిమితం అవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి గ్యారెంటీ లేదు కానీ గ్యారెంటీ ఆరు కరెంట్ పథకాలు తెస్తున్నాను పలుకుతుందని ఎద్దేవ చేశారు. గ్రామ గ్రామాన ఉన్న సమస్యలు తెలిసిన నేను వాటన్నింటినీ పరిష్కరించి అభివృద్ధిలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాన్ని ముందు వరుసలో ఉంచుతా అన్నారు. గతంలో కూడా మండలాన్ని ఎంతో అభివృద్ధి చేసుకున్నామని, మరల మండలంలోని ప్రతీ గ్రామానికి బిటి రోడ్లు మంజూరు చేసి అభివృద్ధి చేస్తా అన్నారు. పెద్ద చెరువు ఆన్లైన్ రిజర్వాయర్‌తో ప్రతి ఎకరానికి సాగునీరు అందుతుందని తెలియజేశారు.మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసుకొని మండల కేంద్రాన్ని అభివృద్ధి చేసుకుందాం అన్నారు. మండల కేంద్రంలో కొత్త మోడల్ మార్కెట్ ఏర్పాటుతోపాటు, మండల కేంద్రం నుండి నెళ్లట్ల గ్రామము వరకు బిటి రోడ్డు మంజూరీ చేసుకుందామని తద్వార హైదరాబాద్ వెళ్ళడానికి అణకువగా ఉంటుందని చెప్పారు.అభివృద్ధి ఫలాలను ఇచ్చే ప్రభుత్వాన్ని వదులుకోవద్దని, మరోసారి కెసిఆర్ ప్రభుత్వాన్ని ఎన్నుకొని తన గెలుపునకు తోడ్పడి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఇల్లందుల బేబీ శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ కర్ణాకర్ రావు, మాజీ మార్కెట్ చైర్మన్ అన్న బ్రహ్మారెడ్డి, ఎంపీటీసీలు జ్యోతి రజిత యాకయ్య, ఇల్లందుల స్రవంతి మొగిలి, కో ఆప్షన్ నెంబర్ ఎండి నజీర్ ,గ్రామ శాఖ అధ్యక్షులుసింగారపు శ్రీధర్, కుల్ల రాజు, వార్డు మెంబర్ కుక్కల సారంగం, రమేష్ బాబు, యాకూబ్ పాషా,మైనార్టీ నాయకులు ఎండి ముజీబుద్దీన్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

హమాలీ కార్మికుల వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



హమాలీ కార్మికుల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో హమాలీ కార్మికుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అంబటి సోమయ్య అధ్యక్షత వహించగా వారు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారుగా 5 లక్షల మంది హమాలీ కార్మికులు ఉన్నారని, వారి సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని తీవ్రంగా మండిపడ్డారు.తెలంగాణవస్తే కార్మికుల బతుకులు మారుతాయని హమాలీ కార్మికులు ఆశించినట్లు తెలిపారు.ఏళ్ల తరబడి హమాలి కార్మికులు ఎదురుచూస్తున్న వెల్ఫేర్ బోర్డు తెలంగాణ ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. హమాలీ కార్మికులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రమాద బీమా, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరారు. 55 సంవత్సరాలు దాటిన హమాలి కార్మికులకు నెలకు 6000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలన్నారు. పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో హమాలీ కార్మికులకు ప్రభుత్వ స్థలం కేటాయించి అడ్డా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, ఏనుగతల వెంకన్న, గాదపాక కుమార్, షేర్ సమ్మయ్య, సిహెచ్ పరమేష్, ఎండి మైబు, బి.యాకన్న, ఎండి అబ్బాస్, ఎండి గుంశా, నాగన్న, ఆంజనేయులు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి





నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతిని బుధవారం పోపా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో పోపా అధికార ప్రతినిధి పిట్టల సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా నాయకులు వేముల బాలరాజు, పోపా జనగామ అధ్యక్షులు దోర్నాల వెంకటేశ్వర్లు తదితరులు మాట్లాడుతూ పద్మశాలి బిడ్డ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం మంత్రి (1969) పదవికి రాజీనామా చేసిన మొదటి ప్రజా ప్రతినిధి అని కొనియాడారు. సెప్టెంబర్ 27న సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోపా ప్రధాన కార్యదర్శి ఎక్కలదేవి సింహాద్రి, ఉపాధ్యక్షులు ఏళ్ళ జనార్థన్, కాముని శ్రీనివాస్,దోర్నాల కుమార్, నల్ల అంజనేయులుపాల్గొన్నారు.

లక్ష్మణ్ జీవితం ఆదర్శనీయం : అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్

కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితం అందరికి ఆదర్శనీయమని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారి రవీందర్ అధ్యక్షతన కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రోహిత్ సింగ్ బాపూజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడు, తొలిదశ తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న బాపూజీ విద్యా రంగం అభివృద్ధికి, చేనేత రంగ అభివృద్దిని విశేష కృషి చేశారన్నారు. 1969 మంత్రి పదవిని వదులుకొని నిబద్ధత గల రాజకీయ వేత్తగా, తెలంగాణ ఉద్యమ కారుడిగా పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల బాలరాజు, బిసి సంఘం నాయకులు దోర్నాల వెంకటేశ్వర్లు, బిసి సంఘాల సమన్వయకర్త కన్నా పరశురాములు, డిటిఒ నర్సింహారెడ్డి, కె. ఆర్.లత, డిఎఒ వినోద్‌కుమార్, డిఈఒ రాము, డిపిఒ రంగాచారి, ఎస్సీ కార్పోరేషన్ ఈ.డి.కోర్నెలియస్, హ్యాండ్లూమ్ ఎ.డి.చౌడేశ్వరి, బిసి సంఘం నాయకులు సింహాద్రి, మచ్చ బాలనర్సయ్య, పిట్టల సతీష్ తదతరులు పాల్గొన్నారు.

తెలంగాణ తొలి ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ : ఎస్పీ చంద్రమోహన్

నవతెలంగాణ-మహబూబాబాద్



అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడిన తెలంగాణ తొలి ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ చంద్రమోహన్ కొనియాడారు. కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను బుధవారం మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ చంద్ర మోహన్ కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం పోరాడిన, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ తొలి ఉద్యమకారుడు, దేశ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని, అవే విలువలను జీవితాంతం పాటిస్తూ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటాల్లో అన్ని దశల్లోనూ స్ఫూర్తిగా నిలిచిన, అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం, సహకార రంగాల పటిష్టత కోసం జీవితమంతా కృషి చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడీ ఉద్యోగుల మానవహారం

నవతెలంగాణ-పెద్దవంగర

తమ న్యాయపరమైన డిమాండ్‌లను పరిష్కరించాలని కోరుతూ బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంగన్వాడీ ఉద్యోగులు మానవహారం నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ టీచర్స్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పసుల స్వరూప మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా అంగన్వాడీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గత రెండు వారాలుగా అంగన్వాడీలు నిరవధిక సమ్మె కొనసాగిస్తున్న స్పందించకపోవడం ప్రభుత్వ బాధ్యతారహిత్యానికి నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా వెంటనే ముఖ్యమంత్రి స్పందించి, అంగన్వాడీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు మంజుల, ఝాన్సీ, రేణుక, అంబిక, మమత, యాదమ్మ, యాకలక్ష్మీ, ఎల్లమ్మ, ఐలమ్మ పాల్గొన్నారు.

అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య

నవతెలంగాణ-పెద్దవంగర



అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, సర్పంచ్ సలిదండి మంజుల సుధాకర్ అన్నారు. బుధవారం మండలంలోని అవుతాపురం గ్రామంలో స్నేహ యూత్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద దాతలు ఉపసర్పంచ్ బొమ్మెరబోయిన దేవేంద్ర కేశవులు సహకారంతో మహా అన్నదానం కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు పోలకొండ కృష్ణమూర్తి, మండల అధికార ప్రతినిధి బానోత్ సోమన్న, మండల ప్రచార కార్యదర్శి లింగాల రమేష్, గ్రామ పార్టీ కార్యదర్శి చిలుకమూర్తి సత్తయ్య, నాయకులు బెల్లంకొండ యాకయ్య, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, బెల్లంకొండ బిక్షపతి,యూత్ నాయకులు బొమ్మెరబోయిన సంపత్,కోట సురేష్, కోట రాజు, నానాబాల సాంబరాజు, కోట రాజశేఖర్, బొమ్మెరబోయిన సురేష్ పాల్గొన్నారు.

డ్రోన్ పిచికారి పై అవగాహన సదస్సు

నవతెలంగాణ-పెద్దవంగర



డ్రోన్ సహాయంతో వ్యవసాయ సాగులో క్రిమిసంహారక మందుల పిచికారి పై రైతులకు అవగాహన సదస్సు కల్పించనున్నట్లు ఎంపీటీసీల ఫోరం మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ బానోత్ రవీందర్ నాయక్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్మెంట్, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ట్రైనింగ్, నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ రామంతపూర్ వారి ఆధ్వర్యంలో 29న మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల పరిధిలోని రెడ్డికుంట తండాలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. వ్యవసాయ అధికారులు క్రిమిసంహారక మందుల పిచికారిలో డ్రోన్ వినియోగాన్ని ప్రోత్సహించాలన్నారు. తద్వారా కూలీల ఖర్చులు తగ్గడంతో పాటుగా, సమయం ఆదా అవుతుందని పేర్కొన్నారు. పంటల దిగుబడి కూడా గణనీయంగా పెరుగుతుందని చెప్పారు. డ్రోన్ వినియోగం పై నిర్వహించే అవగాహన సదస్సును రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు పంపిణీ

నవతెలంగాణ-మరిపెడ



మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం దివ్యాంగులకు (వికలాంగులకు) త్రిచక్ర వాహనాలు చేతిపూతకర్రలు కృత్రిమ అవయవాలను ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగులకు కేసీఆర్ ప్రభుత్వం అండగా నిలిచిందని వారందరికీ 40,016 రూపాయలను ప్రభుత్వ వారికీ కొన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి వారికి కత్రిమ అవయవాలను అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్రావు, మున్సిపల్ చైర్ పర్సన్ సింధూర రవికుమార్, వైస్ చైర్మన్ బుచ్చి రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఏ.రాజ్,మున్సిపల్ కౌన్సిలర్ పరశురాములు, బోడ కిషన్, ప్రగతి శ్రీపాల్ రెడ్డి, సుజాత వెంకన్న స్రవంతి భద్రయ్య, లలిత వెంకటేశ్వర్లు, రాంబాబు,వెంకన్న కుడితి మహేందర్ రెడ్డి, అచ్యుత రావు, దర్గయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షులు జాటోత్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 2 నుండి 9 వరకు కేవీపీఎస్ జయంతి ఉత్సవాలు : మండలాధ్యక్షులు తప్పెట్ల విజయ్

నవతెలంగాణ-మరిపెడ



అక్టోబర్ 2 నుండి 9 వరకు కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) 25వ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షులు తప్పట్ల విజయ్ అన్నారు. బుధవారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో మండల కమిటీ సమావేశం జరిగింది.ఈసందర్భంగా విజయ్ మాట్లాడుతూ కేవీపీఎస్ పోరాట ఫలితంగా అనేక హక్కులను సాధించుకున్నామని తెలిపారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వ పరిపాలనలో కుల వివక్షత రూపాలు విశ్వరూపం దాల్చాయని 1998 అక్టోబర్ 2 కేవీపీఎస్ ఏర్పడిందన్నారు. అక్టోబర్ 2న గ్రామ గ్రామమున కేవీపీఎస్ జెండాలు ఎగరవేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల కోశాధికారి పత్తిపాటి వినయ్, నాయకులు చింతా వెంకటేష్, గంగుల వెంకటేష్, నందిపాటి నవీన్, మ ల్లెపంగు విజయ్, గోపి రమేష్, గోపి, మధుసూదన్, వడ్లకొండ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాను బాధ్యతగా తీసుకోవాలి

ఓటరు జాబితా పరిశీలకురాలు బాల మాయాదేవి

నవతెలంగాణ-మహబూబాబాద్

ఓటర్ల జాబితా పరిశీలనలో ఎన్నికల అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని ఓటర్ల జాబితా పరిశీలకులు బాల మాయాదేవి ఆదేశించారు. బుధవారం ఐడిఓసిలోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఓటర్ల జాబితా నివేదిక రూపొందిస్తున్న తీరును జిల్లా రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ శశాంక ఆధ్వర్యంలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా పరిశీలకులు మాట్లాడుతూ ఓటర్ల జాబితా మార్పులు, చేర్పులు, తొలగింపులు విషయాలపై ఎన్నికల అధికారులు అవగాహన కలిగిఉండాలని,బాధ్యతతో పని చేయాలన్నారు. ఓటర్ల తొలగింపు విషయంలో జాగ్రత్త వహించాలని తగిన ఆధారాలు ఉంటేనే వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు పాటించాలని, పెండింగ్‌లో ఉన్న ఫారమ్‌లను పరిష్కరించే విధానాన్ని తెలియజేశారు.ఈ సమావేశంలో అదనపు ఆర్వో (అదనపు కలెక్టర్) డేవిడ్ మహబూబాబాద్ తొర్రూరు ఈఆర్వోలు (ఆర్డివోలు) అలివేలు, నరసింహారావు, 18 మండలాల ఏఈఆర్ఓలు (తహసిల్దార్లు) ఎన్నికల విభాగం అధికారులు శ్యామ్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి హరీష్ పర్యటన విజయవంతం చేయాలి

మంత్రి సత్యవతి రాథోడ్



నవతెలంగాణ-మహబూబాబాద్

వచ్చే నెల 1వ తేదీన ఆర్థిక, వైద్యా ఆరోగ్య శాఖల మంత్రి తన్నీరు హరీశ్ రావు పర్యటనకు సంబంధించి ఏర్పాట్లు అన్ని పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని, మహబూబాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల ఏర్పాట్లు చేయాలని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. బుధవారం ఐడిఓసి స్టేట్ చాంబర్‌లో ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజ్, ఇంజనీరింగ్ కాలేజ్, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల అనంతరం నిర్వహించనున్న భారీ బహిరంగ సభ ఏర్పాట్లపై అధికారులకు మంత్రి పలు సూచనలు చేశారు.

రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన భూపాల్ నాయక్



నవతెలంగాణ-నరసింహులపేట

రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన బుధవారండోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ నుండి దరఖాస్తు చేసుకున్న, ననావత్ భూపాల్ నాయక్ డోర్నకల్ ప్రజలకు అండగా నిలుస్తూ కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ, ప్రజల మధ్యలో ఉంటున్న కిసాన్ పరివార్ అధి నేత డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే, డోర్నకల్ నియోజకవర్గంలోని, మేధావులను, ప్రజా సంఘాల నాయకులను, కుల సంఘ నాయకులను, రైతులను, వివిధ పార్టీ నేతలను, కలుపుకొని, రౌం డ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తూ, విస్తృతస్థాయి ప్రచారం నిర్వహిస్తూ, విలేకరులతో చిట్ చాట్ చేస్తూ, విద్యార్థులతో సదస్సులు నిర్వహిస్తూ, నిత్యం జనంలో ఉంటున్న భూపాల్ నాయక్ టికెట్ ఇవ్వాలని తన బృందం కోరుతుంది. కలిసిన వారిలో రంగన్న గౌడ్, డివెగిరి, గాంధీ నాయక్, అచ్చిత్ రావు, శివన్న తదితరులు ఉన్నారు.

కులరహిత సమాజంకై పోరాడుదాం..

దళితుల పై, ఆదివాసీల పై దాడుల్ని అరికట్టాలి


న్యూడెమోక్రసీ పిలుపు



నవతెలంగాణ-బయ్యారం

భారత దేశంలో నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ నిర్మూలనకై ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఉద్యమించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధక్ 150వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమంలో భాగంగా మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతులకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా కుల వ్యవస్థ భారత దేశాన్ని పట్టిపీడిస్తుందని దీనితో ప్రజల మధ్య సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, అసమానతలతో పాటు మనసుల మధ్య వ్యత్యాసాలు పెరుగుతున్నాయని, అందుకని కుల వ్యవస్థ నిర్మూలనకు అందరూ కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత షెడ్యూల్డ్ కులాలపై ముఖ్యంగా దళితులు, ఆదివాసీల పై దాడులు దౌర్జన్యాలు అత్యాచారాలు, హత్యలు పెరిగి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల నాయకులు తోకల వెంకన్న, రామచంద్ర మురళి, గండెల పునేష్, రాసమల్ల ఉప్పలయ్య, స్వర్ణపాక సీతారాములు, బొల్లం సోమక్క, నందగిరి సత్యం, వల్లాల బిక్షం, నిమ్మరబోయిన సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ పోటీల్లో సత్తా చాటిన కేజీబీవీ విద్యార్థులు



నవతెలంగాణ-పెద్దవంగర

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) క్రీడా పోటీల్లో మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు సత్తాచాటినట్లు ఆ పాఠశాల ప్రత్యేక అధికారి గంగారపు స్రవంతి తెలిపారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 25, 26 తేదీల్లో తొర్రూరు జోన్ స్థాయి అండర్ 14, 17 వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీలను దంతాలపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీల్లో పాఠశాలకు చెందిన అండర్ 17 కబడ్డీ పోటీల్లో అఖిల, సిరి, దివ్య అండర్ 14 కబడ్డీ పోటీల్లో త్రివేణి, శ్రీజ, అండర్ 17 ఖోఖో పోటీల్లో లక్ష్మీ ప్రసన్న, మానస, అండర్ 14 ఖోఖో పోటీల్లో హారిక, చైతన్య లు జిల్లా స్థాయి పోటీలకు పాఠశాల నుండి 9 మంది ఎంపికైనట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కళ్యాణి, సంధ్య, శైలజ, మమత, శ్రీలత, సరిత, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలి : పీఏసీఎస్ చైర్మన్ చల్లలింగారెడ్డి



నవతెలంగాణ-గూడూరు

ప్రాథమిక సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలని పీఏసీఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయంలో మహాజన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా లింగారెడ్డి సహకార సంఘం నుండి తీసుకున్న రుణాలు తిరిగి సకాలంలో చెల్లించి సంఘ అభివృద్ధికి కృషి చేయాలని రైతులను కోరారు. సంఘంలో ఈ ఏడాది ఏప్రిల్ నుండి సంఘంలో జరిగిన లావాదేవీలపై సభలో సంఘ సభ్యులతో చర్చించారు. ఈ సమావేశంలో సొసైటీ వైస్ చైర్మన్ వేం శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు యాకయ్య, జైపాల్ రమేష్, యాకుబ్ పాషా, సంతోష్, బాల్య, కృష్ణలు పాల్గొన్నారు.

గూడూరులో బీఎస్పీ జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-గూడూరు

బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు జెండా పండుగ కార్యక్రమంలో భాగంగా ఈరోజు బుధవారం గూడూరు మండల కేంద్రంలో జిల్లా ఇన్చార్జ్ ధారా ప్రసాదరావు ఆధ్వర్యంలో జెండా పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ మాట్లాడుతూ అగ్రవర్ణ పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి పేదరిక వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ మత మైనార్టీల ఓట్లను దండుకొని కోట్ల రూపాయలకు కూడబెట్టుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఈసీ మెంబర్ ఎడ్ల శ్రీనివాస్, మహబూబాబాద్ అసెంబ్లీ అధ్యక్షులు తోకల నాగరాజ్, డోర్నకల్ అసెంబ్లీ అధ్యక్షులు మహేందర్, బీవీఎఫ్ కన్వీనర్ గులగట్టి హేమంత్ మండల నాయకులు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

సేవలతోనే గుర్తింపు : కలెక్టర్ శశాంక



నవతెలంగాణ-మహబూబాబాద్

పోస్టల్ శాఖ కార్యకలాపాలు పెంచుకునేందుకు బ్యాంకింగ్ ప్రైవేట్ సెక్టార్స్ తోపాటు కొరియర్ సర్వీసుల కంటే దీటుగా సేవలను విస్తరింప చేసుకొని ప్రజలకు అందుబాటులో ఉన్నప్పుడే గుర్తింపు లభిస్తుందని జిల్లా కలెక్టర్ శశాంక స్పష్టం చేశారు. బుధవారం ఐడిఓసిలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో పోస్టల్ శాఖ వారి డాకు కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాంకు రిబ్బన్ కట్ చేసి కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం పోస్టల్ కార్యకలాపాల సమావేశంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వంలో తపాల శాఖ కూడా ఒక భాగమేనని అందుకే నేటికీ తన స్థానం పదిలపరుచుకున్నదన్నారు.ప్రభుత్వ కార్యకలాపాల్లో తన వంతు సహకారాన్ని అందిస్తూ జిల్లాలో ఉన్న 1 లక్ష, 17 వేల ఆసరా పెన్షన్స్ లబ్ధిదారులకు అందిస్తూ ఉందని అదేవిధంగా ఓటర్ గుర్తింపు కార్డులను కూడా వేల సంఖ్యలో పంపిణీ చేస్తూ సేవలందిస్తున్నదన్నారు. మారుమూల ప్రాంతాలలో సేవలందించడం అభినందనీయమని, తపాల శాఖ ప్రైవేటు సేవా సంస్థలకు దీటుగా పనిచేసినప్పుడే గుర్తింపు లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. తపాల శాఖలో ఉత్తమ సేవలందించిన ఐదుగురు ఉద్యోగులకు మెమెంటోస్ అందించి అభినందించారు. ఈ సమావేశంలో వరంగల్ అధికారి నరసింహస్వామి, జిల్లా అధికారులు సంపత్ నాయక్, సైదా నాయక్ తది తరులు పాల్గొన్నారు.

ఘనంగా పోషణ మహోత్సవాల వేడుకలు

నవతెలంగాణ-బయ్యారం

పోషణ మహోత్సవాల సందర్భంగా బుధవారం మండలంలోని కోటగడ్డ, ఇర్సులాపురం గ్రామ పంచాయతీలలో పోషణ మహోత్సవాల వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు, చిన్నారులకు అక్షర అభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ డెబోర పాల్గొని మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, పిల్లలు మంచి పోషకాహారం తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రంలో సేవలను పొందాలని సూచించారు. 3 నుండి 6 సంవత్సరాల పిల్లలు అంగన్వాడి స్కూల్‌లకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామకృష్ణ,సూపర్వైజర్ జ్యోతి, పోషణ అభయాన్ బ్లాక్ కోఆర్డినేటర్ హరీష, అంగన్వాడీ టీచర్లు మల్లికాంబ, విజయ, లక్ష్మి, ఆయాలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలపై ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి









సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న

నవతెలంగాణ-మహబూబాబాద్

అంగన్వాడీల పైన ప్రభుత్వ మొండి వైఖరి నశించాలని అంగన్వాడీ టీచర్ అండ్ హెల్పర్స్ జిల్లా కార్యదర్శి ధారా స్నేహ బిందు అన్నారు. తమ న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించాలని అంగన్వాడీలు చేపట్టిన సమ్మె 17వ రోజుకు చేరింది. ఈ సమ్మెలో భాగంగానే బుధవారం మానుకోటలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కుమ్మరికుంట్ల నాగన్న, స్నేహ బిందు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా తక్కువ వేతనం ఇచ్చి వెట్టి చాకిరి చేయించుకున్నటువంటి ఈ ప్రభుత్వానికి పెరిగిన ధరలకు అనుగుణంగా తమ యొక్క వేతనాలు పెంచాలని అనేకసార్లు ఆందోళన పోరాటాలు నిర్వహించామని, తమ కుటుంబాలు బతకాలంటే సుప్రీంకోర్టు చెప్పిన ప్రకారం కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా తక్షణమే అంగన్వాడీ టీచర్లను, ఆయాలను పిలిచి చర్చించాలని వారు కోరారు. లేనియెడల రేపు రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆండాలు, ఉపేంద్ర, అమ్మ మరియమ్మ, సౌమ్య, లలిత, ఎల్లారీశ్వరి, పద్మ సునీత, మంగ, స్వరూప పాల్గొన్నారు.

గూడూరు : తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీ టీచర్లు చేపట్టిన సమ్మె బుధవారం నాటికి 17వ రోజుకు చేరింది. తక్షణమే తమ డిమాండ్లను పరిష్కరించి తమకు న్యాయం చేయాలని అంగన్వాడి టీచర్లు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్షురాలు తిరుపతమ్మ, కార్యదర్శి రబియ పాల్గొన్నారు

అంగన్వాడీల ఆకలి కేకలు వినిపిస్తా లేదా..?

వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి అలవాల వీరయ్య

మరిపెడ : మిగులు బడ్జెట్ ఉందంటారు.. ధనిక రాష్ట్రమని చెప్తారు.. గత 17 రోజులుగా అంగన్వాడీల జీతాల కోసం పోరాటం చేస్తుంటే వారి ఆకలి కేకలు ప్రభుత్వాలకు వినిపించటం లేదా...? అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అలవాల వీరయ్య కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించారు. తక్షణమే అంగన్వాడీలైన టీచర్లను ఆయమ్మలను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని, పెన్షన్, ఈఎస్ఐ లాంటి సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మరిపెడ మండల కేంద్రంలో అంగన్వాడీల 17వ రోజు సమ్మెకు ప్రజా సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటించి సంఘీభావం తెలిపాయి. ముందుగా అంగన్వాడీలు మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి రాజీవ్ గాంధీ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభకు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అలవాల వీరయ్య మాట్లాడుతూ సుప్రీంకోర్టు చెప్పినట్టుగా వారికి కనీసం 26 వేల రూపాయలు వేతనం ఉండాలని కోట్లు చట్టాలు చెబుతుండగా ప్రభుత్వాలు దానిని అమలు చేయకుండా చట్టానికి తూట్లు పొడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దిగివచ్చి సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను ఉధృతం చేయాలని అంగన్వాడీలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ అండ్ హెల్పర్లు యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజయ్య, నాయకులు అనంతచారి, దొంతు సోమయ్య,అంగన్వాడిల మండల అధ్యక్షురాలు కుమ్మరికుంట్ల జ్యోతి, పుష్ప, అబ్బాయిపాలెం సెక్టార్ లీడర్లు రాములమ్మ, స్వరూప, మంగమ్మ ధర్మారం సెక్టార్ లీడర్లు నీలమ్మ, లక్ష్మి, ఎల్లంపేట సెక్టార్ నాయకురాలు జ్యోతి, కవిత, నిలుకుర్తి సెక్టార్ నాయకురాలు ఉమా, తాళ్ల ఉకల్ సెక్టార్ లీడర్ రమా, స్వర్ణ, కళమ్మ, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు ఖండిస్తూ నిరసన

గార్ల : అంగన్వాడీల సమస్యలను పరిష్కరించని ప్రభుత్వ తీరుకు నిరసనగా శాంతియుతంగా ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీలను అక్రమంగా అరెస్టులు చేయడం అ ప్రజాస్వామిక మని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ అన్నారు. అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో శాంతియుతంగా ఆందోళన చేయడానికి సిద్ధం అవుతున్న అంగన్వవాడీలను ప్రభుత్వం పోలీసులతో అక్రమంగా అరెస్టులు చేయడానికి ఖండిస్తూ బుధవారం స్థానిక నెహ్రూ సెంటర్‌లో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలకు సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి నెలకు 26 వేల రూపాయల వేతనాన్ని ఇచ్చి, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించి ఐసిడిఎస్ సెంటర్‌ల ద్వారా గర్భిణీలు, బాలింతలకు, చిన్నారులకు పౌష్టికాహారం అందించాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో జిల్లా, మండల నాయకురాలు నీలా దేవి, టి.పద్మ, సుజాత, క్రిష్ణ కుమారి, శ్రీలక్ష్మి, వసంత, లక్ష్మీ పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి కొండా లక్ష్మణ్







నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు, బలహీన వర్గాల స్ఫూర్తిప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజి సేవలు స్మరించుకుంటు ఆయన సేవలను భావితరాలకు అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. బుధవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో ఐడిఓసిలోని స్టేట్ ఛాంబర్‌లో ఆయన చిత్ర పటానికి జిల్లా కలెక్టర్, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి పూలమాలలతో ఘనంగానివాళులర్పించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, తెలంగాణ గర్వించ దగ్గ గొప్ప నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని, తెలంగాణ మహోద్యమంలో వీరోచితంగా కృషి చేసిన స్వతంత్ర సమరయోధుడు, తెలంగాణ పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించుకోవడం అత్యంత గొప్ప విషయమన్నారు. తెలంగాణ ఆవిర్భావం కొరకు వీరోచితంగా కృషి చేసిన ఆయనకు సముచిత గౌరవాన్ని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక, జడ్పీ చైర్మన్ ఆంగోత్ బిందు, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, మున్సిపల్ చైర్‌పర్సన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, జిల్లా బిసి సంక్షేమ అధికారి నరసింహ స్వామి,కార్పొరేటర్లు మార్నేని వెంకన్న, బిసి సంఘ నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచారని పద్మశాలి మండల, పట్టణ అధ్యక్షులు నరసయ్య, వీరన్నలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతిని పురస్కరించుకొని ఎంపీడీవో రవీందర్రావు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మూడు తరాల ఉద్యమ నాయకులుగా వీరోచితంగా పోరాడిన వ్యక్తిగా, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర ఆయన దన్నారు.ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘ ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాస్,కోశాధికారి మామిడాల శ్రీనివాస్, పట్టణ యూత్ అధ్యక్షుడు చెలమల్ల కిరణ్, పట్టణ కోశాధికారి మిడుతనపల్లి ప్రకాష్, సంఘ భవన నిర్మాణ కన్వీనర్ సామల రమేష్, కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు : మహోన్నతుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీని ప్రతీ ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్యలు అన్నారు. పద్మశాలి సంఘం, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ కమిటీల ఆధ్వర్యంలో బుధవారం డివిజన్ కేంద్రంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం విశ్రాంతిభవనంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జీవితాంతం అవిశ్రాంత పోరాటం సాగించిన కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళితరత్న గుండాల నర్సయ్య, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ ఎన్నమనేని శ్రీనివాస్ రావు, కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ కమిటీ కన్వీనర్ గడ్డం ఈశ్వర్, జిల్లా పద్మశాలి సంఘం కోశాధికారి పెండెం రమేష్, జిల్లా పోపా అధ్యక్షులు బుదారపు శ్రీనివాస్, మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు కోట వెంకటేశ్వర్లు, నాయకులు కూరపాటి సోమయ్య, కందగట్ల సోమశేఖర్, చిట్యాల శంకర్, దుస్స వీరన్న, సాదుల రాజశేఖర్, రాపోలు ప్రభాకర్ పాల్గొన్నారు.

గూడూరు : కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి వేడుకలు బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా బుధవారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దార్ల శివరాజ్ జిల్లా ఇన్చార్జులు ఎల్.విజయకాంత్, దారా ప్రసాదరావు, జిల్లా అధ్యక్షులు ఇసంపల్లి ఉపేందర్, ఈసీ మెంబర్ ఎడ్ల శ్రీనివాస్, మహబూబాబాద్ అసెంబ్లీ అధ్యక్షులు తోకల నాగరాజు, డోర్నకల్ అసెంబ్లీ అధ్యక్షులు బాష్పంగు మహేందర్, గులగట్టు హేమంత్ రామక్క, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



భగత్ సింగ్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-గార్ల

చిరు ప్రాయంలోనే దేశం కోసం ప్రాణాలను అర్పించిన గొప్ప దేశభక్తుడు షాహిద్ భగత్ సింగ్ అని పిడిఎస్‌యు మండల కార్యదర్శి యం.మహేష్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని మద్దివంచ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో భగత్ సింగ్ జయంతి వేడుకలను బుధవారం పిడిఎస్‌యు అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్య వాదుల నియంతత్వ పోకడ లపై ఉద్యమిస్తూ పార్లమెంటులో బాంబు విసిరి ఉరికొయ్యలను ముద్దాడిన మరణించిన భగత్ సింగ్ దేశ ప్రజలలో చైతన్యం రగిలించిన గొప్ప విప్లవకారుడు అని ఆయన సేవలను కొనియాడారు. భగత్ సింగ్ చెప్పినా నాస్తికత, సామ్రాజ్యవాద వ్యతిరేకతను నేటి యువతరం అందిపుచ్చుకుని నేడు దేశంలో బిజెపి అనుసరిస్తున్న ఫాసిస్టు మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు చరణ్, సంజన, మేఘన, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దుపట్లు పంపిణీ



నవతెలంగాణ-గార్ల

గణేష్ నవరాత్రులను పురష్కరించుకోని గణేష్ యువ సేన కమిటీ అధ్వర్యంలో నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయం అని ఎస్సై బానోత్ వెంకన్న ప్రభుత్వ వైద్య అధికారి రాజ్ కుమార్ జాదవ్ అన్నారు. స్థానిక వర్తక సంఘం భవనంలో బుధవారం గణేష్ యువ సేన అధ్వర్యంలో పేదలకు బుధవారం దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవుళ్లపై భక్తితో పాటు సమాజంలో తమవంతు బాధ్యతను కలిగి రానున్న శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గణేష్ యువ సేన కమిటి దుప్పట్లు పంపిణీ చేయడం మంచి కార్యక్రమం అని అన్నారు. కార్యక్రమంలో దాత జింతెదర్ అగర్వాల్ కుమారులు, గౌరవ్ అగర్వాల్, నిహల్ అగర్వాల్, గణేష్ యువ సేన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మలిదశ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

నవతెలంగాణ-గార్ల

తెలంగాణ రాష్ట్ర పోరాట మలిదశ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని లంబాడీల హక్కుల పోరాట రాష్ట్ర అధ్యక్షుడు,ప్రభుత్వ ఆరోగ్య సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర నాయకులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ అన్నారు.స్థానిక నెహ్రూ సెంటర్‌లో తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమకారులు చేపడుతున్న నిరహార దీక్ష కు బుధవారం సంఘిబావం తెలిపి మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలనలో తెలంగాణప జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి ఎన్నో అడ్డంకులు, ఇబ్బందులు పడుతూ ఉద్యమాలు నిర్వహించిన ఉద్యమకారులకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వారి సంక్షేమానికి కృషి చేసి వారికి సముచిత స్థానం కల్పించాలని కోరారు. సంఘిబావం తెలిపిన వారిలో సిపిఎం, బిఎస్‌పి పార్టీల నాయకులు కందునూరి శ్రీనివాస్, అజ్మీర వెంకన్న,ముల్కనూరు ఎంపిటీసి మాళోత్ వెంకట్ లాల్ ఉన్నారు. దీక్షలో ఉద్యమకారులు జడ సత్యనారాయణ, భూక్య నాగేశ్వరరావు, వి.రాజశేఖర్, కె.జగదీష్, సిహెచ్. గణేష్, జి.భద్రయ్య, వీరాస్వామి, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఉల్లాసానికి దోహదపడనున్న పర్యాటక రంగం

జిల్లా కలెక్టర్ కె.శశాంక



నవతెలంగాణ-మహబూబాబాద్

పర్యాటక ప్రాంతాల సందర్శన మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తుందని ఆరోగ్యపరంగా ఉత్తేజితులను చేస్తుందని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు.బుధవారం ఐడిఓసిలోని కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో సెప్టెంబర్ 27ను పురస్కరించుకొని మంగళవారం విద్యార్థిని విద్యార్థులకు పర్యాటక రంగంపై జిల్లా విద్యాశాఖ జిల్లా యువజన క్రీడల శాఖల సంయుక్త ఆధ్వర్యంలో పోటీ పరీక్షలను నిర్వహించారు.జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీ పరీక్షలలో గెలుపొందిన విజేతలకు కలెక్టర్ బహుమతులను అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జల వనరులు పుష్కలంగా ఉన్నాయని వాటిని వినియోగించుకోవడంలోనే వెనుకబడి ఉన్నామన్నారు. బయ్యారం పెద్ద చెరువు గూడూరు భీముని పాదం అటవీ ప్రాంతంలో కొలువై ఉన్న గుంజేడు ముసలమ్మ కొత్తగూడ మండలంలో వెలసిన పూనుగొండ్ల పడిగిద్ద రాజు దేవాలయం గంగారంలో ఉన్న ఏడు బావుల జలపాతం , ఏజెన్సీ ప్రాంతాల ప్రకృతి రమణీయత కురవి మండలంలోని కందికొండ దేవాలయం మాటేడు కాకతీయుల దేవాలయాల శిల్ప సంపద వంటివి కాక జిల్లాగా ఆవిర్భవించిన మహబూబాబాద్ కేంద్రానికి అతి దగ్గరలో అర్బన్ పార్క్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇవేగాక జిల్లాలో జనవరి పుష్కలంగా ఉన్నందున ఏజెన్సీ ప్రాంతం అయినందున ప్రకృతి రమణీయత విస్తృతంగా ఉన్నందున వాటిని ఆస్వాదించేందుకు ఎనిమిది వాచ్ టవర్స్ ఉన్నాయన్నారు. జిల్లాలో వివిధ ప్రాంతాలలో వాటిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా అద్భుతమైన చారిత్రక సంపద కూడా కలిగి వుందని అన్నారు. ప్రతీ ఒక్కరూ మన చరిత్ర,సంస్కృతిని తెలుసుకోవాలన్నారు. పర్యాటకులు సందర్శిస్తేనే వసతులు కల్పన పెరుగుతుందని ఆ దిశగా సందర్శకులు ఆలోచన చేయాలన్నారు.శాఖ పరంగా ఆదాయం సమకూరుతుందని పర్యాటక ప్రాంతాలు విలసిల్లుతాయని జిల్లా కీర్తి ఇనుమడిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రమాదేవి, సిపిఓ సుబ్బారావు, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని వినాయక నిమర్జనాలు జరిగే అలిగేరు బ్రిడ్జి, కోటగడ్డ బ్రిడ్జిలను సిఐ కె.బాబురావు, ఎస్ఐ ఉపేందర్, తహసిల్దార్ భగవాన్ రెడ్డి, ఎంపీడీఓ సత్య నారాయణ రెడ్డిలు కలిసి బ్రిడ్జ్‌ల వద్ద గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలని సూచించారు. నిమర్జనానికై అలిగేరు బ్రిడ్జ్ వద్ద, కోటగడ్డ బ్రిడ్జి వద్ద ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నవరాత్రులలో ముఖ్యమైన 9వ రోజు, 11వ రోజు భద్రతాపరంగా మరింత కట్టుదిట్టం చేస్తామని వెల్లడించారు. ప్రజలకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా ట్రాఫిక్ నియంత్రించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేసామన్నారు. భద్రత ఏర్పాట్లలో లాండ్ ఆర్డర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు కూడా పర్యవేక్షిస్తున్నారన్నారు. విగ్రహ కమిటీ సభ్యులందరు నిమజ్జనాన్ని 9 గంటలలోపు పూర్తిచేయాలని, ఊరేగింపులో భాగంగా డీజేలు వాడకుండా, బ్యాండును మాత్రమే వాడాలని సూచించారు. నిమర్జనం చేసే క్రమంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అసంగిక కార్యక్రమాలు, శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బయ్యారం పెద్దచెరువులో విగ్రహ నిమజ్జనం అనుమతించబడదన్నారు.

నరసింహులపేటలో...

నవతెలంగాణ-నరసింహులపేట

మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో గణేష్ నిమజ్జనం వేడుకలు ఘనంగా జరిగాయి. మండల వ్యాప్తంగా యువత, భక్తులు సందడిగా గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు చేపడుతున్నారు. వినాయక ప్రతిమలను ట్రాక్టర్లలో వీధుల్లో ఊరేగించి గంగమ్మ ఒడికి చేరుస్తున్నారు. నిమజ్జనం కార్యక్రమాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు పటిష్ఠ బందోబస్తు నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలలో సుమారు 30 వినాయక విగ్రహాలతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లోని గణనాథులను కౌసల్యాదేవపల్లి వాగులో బంధం చెరువు పెద్ద చెరువు కాల్వలో నిమజ్జనం చేశారు. నిమజ్జన సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. చెరువులు, కాల్వల వద్ద యువత అత్యుత్సాహం వద్దని, అప్రమత్తంగా ఉండాలని కోరారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

నవతెలంగాణ-మహబూబాబాద్

స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ నేత, బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో రాష్ట్ర గిరిజన స్త్రీ – శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ గారు వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ మాజీ మంత్రి, తెలంగాణ పోరాటయోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ, తెలంగాణ సమాజానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. తొలి, మలిదశ తెలంగాణ పోరాటంలో ఆయన పాల్గొన్నారని గుర్తు చేశారు. తన జీవిత కాలమంతా అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పరితపించిన గొప్ప నాయకుడు బాపూజీ అన్నారు. ఆమహనీయుడి సేవలు తెలంగాణకే గర్వకారణమని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ కుమారి అంగోత్ బిందు, శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శశాంక, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ బలరాం నాయక్, ట్రైబల్ వెల్ఫేర్ డీడీ ఎర్రయ్య ఆర్‌సిఓ రాజ్యలక్ష్మి ఈఈ హేమలత,డిసిహెచ్ఎస్ వెంకట్ రాములు పాల్గొన్నారు.

సామాజిక మాధ్యమాలలో ఇష్టానుసారంగా పోస్టులు చేస్తే చట్టరీత్యా చర్యలు : ఎస్ఐ

నవతెలంగాణ-నర్సింహులపేట

సామాజిక మాధ్యమాన్ని (వాట్సాప్ గ్రూప్లలో, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్) సక్రమంగా వాడుకోవాలని ఆట్లాకాకుండా ఒక వ్యక్తికి/ సామాజిక వర్గానికి/పార్టీల స్వేచ్ఛ, భద్రతకు మరియు గౌరవానికి భంగం కలిగే విధంగా సోషల్ మీడియా వేదికగా హై ప్రొఫైల్ విఐపిలను టార్గెట్ చేసి వాళ్ళను కించపరిచే విధంగా పోస్ట్‌లు పెట్టిన, వ్యంగ్యంగా మిమిలు, ఫోటో మార్ఫింగ్‌లు వీడియోలు పెట్టినా, కటినమైన చర్యలు తీసుకుంటామని, ఎదుటి వారి ప్రతిష్టకు ఎవరు భంగం కలిగించరాదు అని స్థానిక ఎస్సై సతీష్ బుధవారం ఆయన తెలిపారు.

అలాగే రెచ్చగొట్టే కోపొద్రేకంగ వుండే పోస్టులను ఎవరైనా పోస్టులు చేస్తే శాంతి భద్రలకు కూడా భంగం కలుగుతుంది, కావున సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు చట్టరీత్యా చర్యలు తీసుకోబడును, గ్రూప్ అడ్మిన్ తక్షణమే అట్టి పోస్టులను గ్రూపు నందు తొలగించాలి లేనియెడల పోస్ట్ చేసిన వారిపై మరియు గ్రూప్ అడ్మిన్‌లపై ఇండియన్ పీనల్ కోడ్ మరియు ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ యాక్ట్ 2008 ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకో బడును స్థానిక ఎస్సై తెలిపారు

ఆశల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఆశల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెట్టుకొండ లక్ష్మి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన రిలేనిరాహార దీక్ష మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యవసర సరుకుల ధరలు పెరగడం వలన ఆశ వర్కర్ల జీతాలు 18 వేల రూపాయలు పెంచి ఫిక్స్ వేతనం చేయాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని పర్మినెంట్ చేయాలని ఆరు నెలల పిఆర్సి బకాయిలు ఇవ్వాలని కరోనా రిస్క్ అలవెన్స్ 16 నెలలవి ఇవ్వాలని నాణ్యమైన డ్రెస్సులు ఇవ్వాలని ఏఎన్ఎం జిఎన్ఎమ్ ట్రైనింగ్ చేసిన ఆశ వర్కర్లను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు కుమారి, సభ్యులు సుమలత, శారద, విజయ స్వరూప, రమ, లావణ్య, రజిత, సుమలత వనమాల, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల ఆధ్వర్యంలో వంటావార్పు



నవతెలంగాణ-తాడ్వాయి

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఆవరణలో బుధవారం అంగన్వాడి టీచర్ అండ్ హెల్పర్లు వంట వార్పుతో వినూత్న నిరసన తెలిపారు. అంగన్వాడి యూనియన్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సమ్మక్క మాట్లాడుతూ 17 రోజులుగా సమస్య పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరికాదని, ప్రభుత్వం అంగన్వాడి టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకపోవడం సరికాదన్నారు. అంగన్వాడీల సమస్య పరిష్కరించే అంతవరకు సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ మండల అధ్యక్షురాలు జమున, అంగన్వాడీ నాయకులు సరిత, రుక్మిణి, సుజాత, నిర్మల, మంజుల, ఆదిలక్ష్మి, ఆయాలు సమ్మక్క రాజమ్మ సత్యమ్మ, 80 మంది అంగన్వాడీలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.



పోషన్‌వాటికలో తలపెట్టిన పనులను పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

పోషన్ వాటిక కార్యక్రమంలో జిల్లాలోని 31 అంగన్వాడీ సెంటర్లలో తలపెట్టిన కిచెన్ గార్డెన్స్, మరియు 50 అంగన్వాడీ సెంటర్లలో ఇంకుడు గుంతలు,నీటి శుద్ధి ప్లాంట్లను,12 సెంటర్లలో ఎల్ ఈ డి టివి లను ఆయా డిపార్ట్మెంట్ లకు అప్పగించిన పనులను అక్టోబర్15 లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సాక్షం అంగన్వాడీ నుండి నిధులు వచ్చినందున అక్టోబర్ 3వ వారంలో కేంద్ర బందం పర్యటన ఉన్నందున గడువులోగా పనులను పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ పురుషోత్తం, హార్టికల్చర్ జిల్లా అధికారి సంజీవరావు,డి డబ్ల్యూ ఓ నాగేశ్వరరావు, భూపాలపల్లి సి డి పి ఓ అవంతిక,మహాదేవపూర్ సి డి పి ఓ రాధిక,పి ఆర్ డి ఈ సాయిలు, ఏ ఈ లు తదితరులు పాల్గొన్నారు..



కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మణీయం

జిల్లా ఎస్పి పుల్ల కరుణాకర్

నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం రాజీ లేని పోరాటాన్ని నడిపిన కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయమని, ఆయన బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి పుల్ల కరుణాకర్ అన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయములో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘన%శీ%గా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ బడుగు బలహీనర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించారని, తెలంగాణ తొలి తరం, మలి దశ, ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పి వి శ్రీనివాస్, భూపాలపల్లి డిఎస్పీ ఏ. రాములు, జిల్లా పోలీసు కార్యాలయ ఏవో వసిం ఫర్హానా, భూపాలపల్లి సీఐ రామ్ నర్సింహరెడ్డి, పోలిసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



దేశంలోనే తెలంగాణ ఆదర్శ రాష్ట్రం

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

గతంలో దేశంలో ఉన్న రాష్ట్రాలను ఆదర్శంగా చూపించే పరిస్థితి ఉంటే నేడు సీఎం కేసీఆర్ ముందు చూపుతో దేశంలో తెలంగాణ రాష్ట్రం ఆదర్శ రాష్ట్రంగా నిలిచిందని ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి, వరంగల్ జెడ్పి చైర్మన్ గండ్ర జ్యోతి, డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావులు అన్నారు. బుధవారం మండలంలోని గుండ్లకర్తి గ్రామంలో 10 లక్షల రూపాయలతో అంతర్గత రోడ్డు నిర్మాణ పనులకు,మొట్లపల్లి గ్రామంలో 10 లక్షల రూపాయలతో అంతర్గత రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన,20 లక్షలతో నూతన ఆరోగ్య ఉప కేంద్ర భవన నిర్మాణానికి భూమి పూజ,60 లక్షలతో నిర్మించిన సొసైటీ కార్యాలయ ముదాయమును ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశానికే అన్నపూర్ణ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం నిలిచి ఆహార ధాన్య ఉత్పత్తి గణనీయంగా పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ లు లక్ష్మీ నరసింహా రావు, కొడారి రమేష్,ఎంపిపి సుజాత సంజీవరెడ్డి, జెడ్పిటిసి లుజోరుక సదయ్య,పులి తిరుపతి రెడ్డి,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు చదువు అన్నారెడ్డి, ఎంపిటీల ఫోరం మండల అధ్యక్షులు మంద సుధాకర్, బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తిరుపతి రావు, వరంగల్ ఎఎంసి డైరెక్టర్ వెంకట్రావు,వైస్ ఎంపిపి రాజేశ్వర్ రావు,సర్పంచ్ పద్మ వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు సంపూర్ణ వికాసానికి తోడ్పడతాయి : ఎస్సై

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



క్రీడలు విద్యార్థి సంపూర్ణ వికాసానికి తోడ్పడుతాయని ఎస్సై శ్రీధర్ అన్నారు. బుధవారం 67వ స్కూల్ గేమ్స్ జోనల్ స్థాయి క్రీడా పోటీలు మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ ఎస్ పాఠశాల ఆవరణలో జోన్ కన్వీనర్ విజిత ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడలకు ముఖ్యఅతిథిగా ఎస్సై శ్రీధర్ హాజరై మాట్లాడారు. (క్రీడల ద్వారా మానసిక శారీరక ఆరోగ్యాలతో పాటు ఉన్నత చదువులకు ఉద్యోగాలకు ఉపయోగపడే ఈ సదవకాశాలను ఉపయోగించుకొని మండల జిల్లా రాష్ట్ర జాతీయస్థాయిలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తమ లుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ పాల్ రెడ్డి, సర్పంచ్ ధర్మారావు, ఎస్ఎంసి చైర్మన్ మహేందర్, ఉపాధ్యాయులు వెంకన్న, వ్యాయామ ఉపాధ్యాయులు రాజయ్య,సురేష్, లింగయ్య, సరూప, శ్రీలత,ఆనంద్ పథ్విరాజ్, సాంబరాజు పాల్గొన్నారు.

వరద బాధితులను ఆదుకోవడంలో విఫలం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి మండలం మొరంచపల్లి వరద బాధితులను ఆదుకోవడంలో అధికారులు పూర్తిగా విఫలం అయ్యారని పరకాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చాడ రఘునాథ్ రెడ్డి ఆరోపించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత రెండు నెలల క్రితం వరద కారణంగా మొరంచపల్లి గ్రామం పూర్తిగా నీట మునిగిందని దీంతో స్పందించిన స్వచ్ఛంద సంస్థలు, ఉద్యోగులు సింగరేణి కార్మికు లతోపాటు పలువురు వరద బాధితుల నిమిత్తం నిధులు సమకూర్చి కలెక్టర్ కు అందించడం జరిగిందన్నారు. నెలలు గడుస్తున్న దాతలు ఇచ్చిన ఆర్థిక సహాయాన్ని బాధితులకు అందించకపోవడం సరైనది కాదన్నారు.ఇప్పటికైనా ఎన్ని నిధులు వచ్చాయో శ్వేత పత్రాన్ని విడుదల చేసి గ్రామస్తులకు అందించాలని కోరారు. లేనిచో గ్రామస్తులతో చర్చించి నిరసన కార్యక్రమాలు చేపడతామని

నేడు ములుగులో మంత్రి హరీష్‌రావు పర్యటన

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు సంక్షేమ పథకాల చెక్కుల పంపిణీ. ఏర్పాట్లను జిల్లా కలెక్టర్, ఎస్పీ లతో కలిసి పరిశీలించిన మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ-ములుగు

రాష్ట్ర ఆర్థిక, వైద్యాఆరోగ్య శాఖల మంత్రి హరీశ్ రావు నేడు (గురువారం) ములుగు జిల్లాకు రానున్నారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలోని గట్టమ్మ సమీపంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రక్కన మెడికల్ కాలేజీకి రాష్ట్ర గిరిజన, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, రెడ్కో చైర్మెన్ సతీష్ రెడ్డితో కలిసి ప్రారబించనున్నారు.ఆలాగే ములుగు మండలంలోని కోడిషల కుంట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న విద్యుత్ ఉప కేంద్రాన్ని ప్రారంభిస్తారు.దానితో పాటు ములుగు ఏరియా ఆసుపత్రిలో ఎస్ఎన్సియూ కేంద్రాన్ని ప్రారంభిస్తారు.అనంతరం అక్కడి నుంచి బండారు పల్లి రోడ్ లోని తంగెళ్ళ స్టేడియంలో ఏర్పాటు చేసిన పబ్లిక్ మీటింగ్ కు హాజరై పలు సంక్షేమ పథకాలకు సంబంధించిన చెక్కులను అందించి బహిరంగ సభలో పాల్గొంటారు.

ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సత్యవతి రాథోడ్

ములుగు జిల్లకు నేడు (గురువారం) మంత్రి హరీష్ రావు రానున్న నేపథ్యంలో ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పి గౌస్ ఆలంలతో కలిసి మంత్రి సత్యవతి రాథోడ్ సభ స్థలికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు.అనంతరం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ సమీపంలో మెడికల్ కళాశాల భవన నిర్మాణ కొరకు శంకుస్థాపన స్థల పరిశీలన చేసి, బండారుపల్లి రోడ్ తంగడి మైదానంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభ స్థలిని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

మంత్రి హరీష్ రావు జిల్లా పర్యటన సభను విజయవంతం చేయాలి తెలంగాణ స్టేట్ రోడ్డు డెవలప్మెంట్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్

బడే నాగజ్యోతి ఎమ్మెల్యేగా గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలనీ, నేటి మంత్రి హరీష్ రావు జిల్లా పర్యటన సభను విజయవంతం చేయాలని తెలంగాణ స్టేట్ రోడ్డు డెవలప్మెంట్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కన్నాయిగూడెం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కన్నాయిగూడెం, మండల అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య, ఆధ్వర్యంలో బుధవారం ముఖ్యకార్యకర్తల అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ స్టేట్ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, కన్నాయిగూడెం, ఏటూరునాగారం, మంగపేట, మండలాల ఇంచార్జి మెట్టు శ్రీనివాస్ హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ములుగు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేను గెలిపించుకోవడం అత్యంత అవసరమని, ప్రస్తుత ములుగు జడ్పిచైర్మన్, ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, బడే నాగ జ్యోతిను ములుగు ఎమ్మెల్యేగా గెలిపించే తీరుదాం అన్నారు. జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజ్, పలు అభివద్ధి కార్యక్రమాల శంకుస్థాపన చేయడానికి ముఖ్యఅతిధిగా తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, శాఖ, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, ములుగు జిల్లాకు పర్యటనకు వస్తున్న శుభసందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి పర్యటన సభను విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి, జిల్లా అధ్యక్షులు పల్ల బుచ్చయ్య, మండల సీనియర్ నాయకులు కావేరి చిన్ని క్రిష్ణ, మండల ప్రధాన కార్యదర్శి పూజరి సత్యనారాయణ, టౌన్ అధ్యక్షులు వాసంపెల్లి రాంబాబు, కుందారపు శ్రీనివాస్, మావూరి వెంకటయ్య, తిప్పనపెల్లి లక్ష్మణ్, ఆలం రాంబాబు, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు, వివిధ గ్రామాల గ్రామ కమిటీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి

నవతెలంగాణ-చిట్యాల

సహకార సంఘాల బలోపేతంతోనే వ్యవసాయ రంగం అభివృద్ధి చెందుతుందని సహకార సంఘాల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని భూపాలపల్లి శాసనసభ్యులు వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సహకార సంఘ బ్యాంక్, గోదాము,షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షురాలు గండ్ర జ్యోతితో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని రూ.106లక్షలతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బ్యాంకు గోదాము షాపింగ్ కాంప్లెక్స్ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు వ్యవసాయమే ప్రధాన జీవనాధారమని, ఇలాంటి కీలకమైన రంగానికి సేవలందించడంలో పీఏసీఎస్‌లదే ముఖ్య పాత్ర అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో సహకార సంఘాలు నిర్వీర్యమై ఉన్నాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సహకార సంఘాలను చైతన్యపరిచి అనేక రకాలుగా అభివద్ధి చేశామన్నారు. సహకార సంఘాల ద్వారా రైతులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలతో పాటు ఎరువులు పురుగుమందులు అందజేచేయడమే కాక రైతులు తమ పంటను నిల్వ చేసుకునేందుకు సహకార సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున లక్షల రూ.లు బడ్జెట్ తో గోదాములు నిర్వహించామన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయల లోపు చేసిన రుణమాఫీ డబ్బులను రైతులకు తిరిగి రుణాల మంజూరు చెక్కులను అందజేశారు. ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి చిట్యాల టేకుమట్ల జెడ్పిటిసిలు గొర్రె సాగర్, పులి తిరుపతి రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొడారి రమేష్ స్థానిక సర్పంచ్ పూర్ణచంద్రరావు ఎంపీటీసీ కట్కూరి పద్మా నరేందర్ స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.





ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను

ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-చిట్యాల

ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె చేస్తున్న ఆశా వర్కర్లకు గండ్ర సత్యనారాయణరావు భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐత ప్రకాశ్ రెడ్డి ఆశా వర్కర్లను కలిసి వారితో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని వారు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా ఆశా వర్కర్ల కు రూ.18 వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా విధులు నిర్వహిస్తున్న ఆశాలకు హెల్త్ కార్డులు అందించి, ప్రమాద భీమా సౌకర్యం రూ.5 లక్షలు ఇవ్వాలని కోరారు. అంతేకాకుండా, ఆశాలకు పని భారం తగ్గించి జాబ్ చార్జీలను విడుదల చేయాలన్నారు. ఆశా వర్కర్లు చేస్తున్న న్యాయమైన సమ్మెకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మధు వంశీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి ఎంపీటీసీ దెబ్బట అనిల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కొమురయ్య దొడ్డికిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన భారీ ఎన్‌కౌంటర్

రాబోవు ఎన్నికలే లక్షంగా కుట్రకు శ్రీకారం
జిల్లాలో మావోయిస్ట్స్ లను అడుగు పెట్టనివ్వం
జిల్లా ఎస్పి గౌష్ ఆలం, ఓఎస్డి అశోక్ కుమార్

నవతెలంగాణ-ములుగు

తెలంగాణ చత్తీస్గడ్ సరిహద్దుల్లో భారీ ఎన్కౌంటర్ నుండి మావోయిస్టులు తృటిలో తప్పించుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం 30 నుండి 40 మంది సాయుధ సిపిఐ మావోయిస్టులు పెద్ద నాయకులతో సహా పేరూరు ఛత్తీస్‌గడ్ బోర్డర్ అడవిలో ఉన్నట్లు సమాచారం అందింది. వారిలో సాంబయ్య ఏ.గోపన్న, కంకణాల రాజి రెడ్డి, ఏ.వెంకటేష్, ఎ.గోలపు మల్లయ్య, ఏ.మల్లేశం, భద్రు, ఏ.పాపన్న, ముచ్చకి ఉంగల్ ఏ.రఘు, ఏ.సుధాకర్, కొవ్వాసి గంగ, ఏ.మహేష్, ఏ.జనార్దన్, నల్లమారి అశోక్, ఏ.విజయేందర్, పూనెం అడుమయ్య, ఏ.గణేష్, కొవ్వాసి రాము, మడకం మంగ, ఏ.మాసా, కుంజ వీరయ్య, ఏ.లచ్చన్న, లక్ష్మణ్, సాంబయ్య, ఏ.ఆజాద్, పొడియం కొసయ్య, ఏ.సుకురామ్, ముస్సాకి దేవల్, ఏ.కరుణాకర్, వెట్టి లక్మా, ఏ.కల్లు, కుంజం ఇడుమ, ఏ.మహిందర్, కారం బుద్రి ఏ.రీటా, శ్యామల దూలే, ముస్సాకి జమున, సోడి కోసి, ఏ.ఝాన్సీ ఇతర దళ సభ్యులు పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని కర్రెగుట్ట ప్రాంతంలో వున్నారని,తెలంగాణ రాష్ట్రంలో సీపీఐ మావోయిస్టు పార్టీ ఏదో ఒక నేరం చేయాలని యోచిస్తున్నట్లు సమాచారం. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఆ ప్రాంతంలో సెప్టెంబరు 27న ఆపరేషన్ చేపట్టారు. ఆ సమయంలో దళం సభ్యులు పోలీసు పార్టీలను చూసి, వారు తమ వస్తువులను అక్కడే వదిలి దట్టమైన అడవి ప్రాంతం గుండా తప్పించుకున్నారు. ఆ తర్వాత, పోలీసు పార్టీ వారిని వెంబడించినప్పటికీ, వారు అడవి లోపలికి పారిపోయారు. అనంతరం పోలీసులు ఆ ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించగా కిట్ బ్యాగుల్లో ఆలివ్ గ్రీన్ డ్రెస్, ఇతర గుడ్డ వస్తువులు, సుతాలీ బాంబు, రేడియోలు, సోలార్ ప్లేట్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు, పాత్రలు, కిరాణా వస్తువులు, దోమతెరలు, మావోయిస్టు సాహిత్యం, మందులు, నీటి డబ్బాలు, సీసాలు, గొడుగులు, కూరగాయల వస్తువులు, తాళ్లు స్వాధీనం చేసుకున్నారు. తప్పించుకుపోయిన మావోయిస్టుల కోసం సోదాలు ఇంకా కర్రెగుట్ట అటవీ ప్రాంతంలో కొనసాగుతున్నాయి. ములుగు జిల్లాలోని ప్రజలను కోరునది ఏమనగా ఎవరూ కూడా మావోయిస్టులకు సహకరించవద్దని, వారి గురించిన సమాచారం అందిన వెంటనే పోలీసు వారికి సమాచారం అందించవలసిందిగా ఈ సందర్భంగా ఎస్పీ గౌస్ ఆలం, ఓఎస్డి అశోక్ కుమార్‌లు ప్రకటనలో తెలిపారు.



అంగన్వాడీల పట్ల నిర్లక్ష్య వైఖరి విడనాడాలి

నవతెలంగాణ-ములుగు



అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న సమ్మె 17 వ రోజు గాంధీ విగ్రహం ముందు వంటా వార్పు చేసి నిరసన తెల్పడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ మంత్రి సత్యవతి అంగన్వాడీలను మోసం చేస్తుందని విమర్శించారు. అంగన్వాడీలకు కనీస వేతనం 26000 ఇవ్వాలని, తదితర సమస్యలు వెంటనే పరిష్కరించాలని జేఏసీతో చర్చలు జరిపి సమ్మె విరమింప చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గుండెబోయిన రవి గౌడ్, అంగన్వాడీలు పద్మ రాణి, రేణుక, భాగ్యలక్ష్మి, అజంతా, సన, మానస, కల్పన, సుమతి పాల్గొన్నారు.

డిఎంఅండ్‌హెచ్ఓ ఆఫీస్ ఎదుట ఆశ వర్కర్లు ధర్నా

నవతెలంగాణ-ములుగు



ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు నిర్ణయించి ఇవ్వాలని, పారితోషికాల పద్ధతి రద్దు చేయాలని, పీఎఫ్,ఈఎస్ఐ సౌకర్యం, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ఆశా వర్కర్స్ చేస్తున్న నిరవధిక సమ్మె మూడో రోజు డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయం ముందు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేం దర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాలను వైరల్ జ్వరాలను ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఆశ వర్కర్ల సమ్మెను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాం డ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఆశ వర్కర్ల సేవలను ప్రభుత్వం గుర్తించడంలో విఫలమైందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గుం డెబోయిన రవిగౌడ్, ఆశ వర్కర్లు రమాదేవి, కవిత, శిరీష, రజిత,వజ్ర, పూలమ్మ సుధ, శ్రావణి,ధనలక్ష్మిసమ్మక్క 60 మంది తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చేతిలో ఆగం అయిన తెలంగాణ పుస్తకావిష్కరణ

పాట రాసిన అశోక్ కుమార్‌ను శాలువాతో సన్మానించిన ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-ములుగు

కెసిఆర్ చేతిలో మోసపోయిన ప్రజల గురించి ప్రొఫెసర్ మంద అశోక్ కుమార్ రాసిన కెసిఆర్ చేతిలో ఆగం అయిన తెలంగాణ అనే పుస్తకాన్ని ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే దనసరి సీతక్క బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ చేతిలో దగా పడ్డారని, సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్రాన్ని దోచుకున్న తెలంగాణ ప్రజల కష్టాల్ని తెలియజేసే పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగిందని, ప్రతి ఒక్కరూ కూడా ఈ పుస్తకాన్ని చదివి, విద్యార్థులు, యువకులు,రైతులు, యావత్తు తెలంగాణ ప్రజలను కెసిఆర్ ఎలా మోసం చేశారో అర్థవంతంగా ఉందని, ప్రతి ఒక్కరూ చదివి కెసిఆర్ మోసాలను తెలుసుకోవాలని అన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ చేసిన మోసాలు అందరికీ అర్థమయ్యేలా పుస్తకాన్ని రాసిన ప్రొఫెసర్ మంద అశోక్ కుమార్‌ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లాది రాంరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ రవి చందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, పట్టణ అధ్యక్షులు చింత నిప్పుల భిక్షపతి, బీసీ సెల్ మండల అధ్యక్షులు, సహకార సంఘ పాలక వర్గ సభ్యులు యాశాడపు మల్లయ్య, బీసీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి అంబటి రవి, ఎస్.సి.సెల్ మండల ఉపాధ్యక్షులు పురుషోత్తం నారాయణ, జిల్లా నాయకులు పురుషోత్తం నర్సింహులు, ఓదెలు, కొరగట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



ఆశ్రమ పాఠశాల కర్లపల్లిలో స్కూల్ కౌన్సిల్ ఏర్పాటు

కల్తీ శ్రీనివాస్ ప్రధానోపాధ్యాయులు

నవతెలంగాణ-గోవిందరావు పేట

విద్యార్థి దశ నుండే పరిపాలన అనుభవం కలిగి ఉండాలి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల కర్లపల్లిలో కమిషనర్ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి, పిఓ- ఐటీడీఏ ఏటూరునాగారం ఆదేశానుసారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కల్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం సీనియర్ ఉపాధ్యాయులు ఎలక్షన్ ఇంచార్జ్ దాయసాగర్, ఉపాధ్యాయుల సమక్షంలో స్కూల్ కౌన్సిల్ స్టూడెంట్స్ లీడర్స్‌ని ఎన్నుకోవడం జరిగింది. స్కూల్ కెప్టెన్‌గా అరవింద్, స్కూల్ వైస్ కెప్టెన్‌గా ఆర్.రణదీప్ ఎన్నికయ్యారు. ఎన్నిక కాబడిన విద్యార్థులు తమ విధులను పాఠశాల అభివద్ధి కోసం ,విద్యార్థుల సంక్షేమం కోసం క్రమశిక్షణతో పనిచేయాలని ప్రధానోపాధ్యాయులు సూచించారు. విద్యార్థులు విద్యార్థి దశ నుండే క్లాస్ రూమ్‌లో, పాఠశాలలో లీడర్ తత్వాన్ని అలవర్చుకుంటూ పరిపాలన అనుభవాన్ని పెంచుకోవాలని అందుకు ఈ ఎన్నికలు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



నిమజ్జనంలో గొడవ , యువకునికి గాయాలు

నవతెలంగాణ-మంగపేట



వినాయయక నిమజ్జనంలో డిజె పాటలు ఓ యువకుని ప్రాణాలకు ముప్పు తెచ్చిన సంఘటన మండలంలోని కమలాపురం గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు కమలాపురం గ్రామంలోని పాత ఊరు వాడలోని హనుమాన్ ఆలయం వద్ద నిమజ్జనంకు వెళుతున్న తమపై ఎస్సై రవికుమార్ అనుచితంగా వ్యవహరించి, సౌండ్ సిస్టెంను ధ్వంసం చేసి అక్కడే ట్రాక్టర్ పై ఉన్న బూర్ల జశ్వంత్ అనే యువకుడిపై చేయి చేసుకోవడంతో ట్రాక్టర్‌పై నుండి పడి తీవ్రగాయాలయ్యి అపస్మారక స్థితిలోకి వెళ్లాడాని ఎస్సై పట్టించుకోకుండా వెళ్లిపోయాడని ఆరోపించారు. కాగా ఈ విషయమై ఎస్సై రవికుమార్ ను వివరణ కోరగా నిబందనలను ఉల్లంఘించి అధిక సౌండ్‌తో ఊరేగింపు చేస్తున్నారని ఇబ్బందికరంగా వున్నా మైకులను, బాక్స్‌లను తొలగించాలని హెచ్చరించి వెళ్లానని తను ఎవరిపై చేయి చేసుకోలేదని తెలిపారు. జశ్వంత్ అనే పిల్లవాడు పిడుసు వచ్చి ఇబ్బంది పడుతున్నాడని తెలియడంతో వెళ్లి తామే ప్రాథమిక చికిత్స అందించి 108కి సమాచారం అందించి ఏటూరునాగారం ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ దొంతి ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-ములుగు



ములుగు మండలం రామ చంద్ర పూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ దొంతి ప్రతాప్ రెడ్డితో పాటు రావుల శ్రీనివాస్ రెడ్డి,నాగం యుగెందర్ రెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్‌ని వీడి కాంగ్రెస్‌లో చేరగా వారికి కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్,బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల భిక్షపతితో పాటు రామచంద్ర పూర్ కాంగ్రెస్ పార్టీ మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గొల్ల కురుమలను బకరా చేసిన ప్రభుత్వం, అధికారులు

సామాజిక న్యాయవేదిక ములుగు జిల్లా అధ్యక్షులు కోరే రవి

నవతెలంగాణ-గోవిందరావుపేట

జిల్లా వ్యాప్తంగా గొల్ల కురుమలను ప్రభుత్వము అధికారులు బకరాలుగా చేశారని సామాజిక న్యాయ వేదిక ములుగు జిల్లా అధ్యక్షులు కోరే రవి యాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని గాంధీ నగర్ గ్రామంలో తెలంగాణ యాదవ మహాసభ ముఖ్య కార్యకర్తల సమావేశం మండలం అధ్యక్షులు బోల్ల రాజాలు యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సామాజిక న్యాయ వేదిక ములుగు జిల్లా అధ్యక్షులు కోరే రవి యాదవ్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో ప్రభుత్వ అధికారులు యాదవులను బకరా చేశారు.గొర్రెల పంపిణీ పథకం అమలులో అధికారుల చేతి వాటం మూలంగా ప్రభుత్వం అందించే ఒక లక్ష డెబ్బది ఐదువేల గొర్రెలను అందిస్తామని తెలిపారు.కానీ ప్రభుత్వ అధికారుల చేతి వాటం మూలంగా గొల్ల కురుమల కు సరియైన గొర్రెలు అందించలేక పోయారు.ఆంధ్ర ప్రాంతానికి తీసుకెళ్లి నానా యాతనలు పెట్టి బక్క చిక్కి న గొర్రెలను అందించి అధికారులు చేతులు దులుపుకున్నారు. అంతే కాకుండా తమ సామాజిక వర్గానికి చెందిన కులస్తునికి వాహనాలను రవాణా కొరకు కిరాయికి తీసుకొని అధిక సంఖ్యలో గొర్రెలను తరలించుట చాలా గొర్రెలు నిలబడలేక ఒత్తిడికి తట్టు కోక చాలా గొర్రెలు మత్యువాత పడ్డాయి. దాని మూలంగా గొల్ల కురుమలు నష్టపోయారు. అధికారులకాసుల కక్కుర్తి గొల్ల కురుమలు నష్టం జరిగింది. ప్రభుత్వం అధికారుల పై విచారణ జరిపి నష్టపోయిన గొల్ల కురుమలకు న్యాయం చేయాలని కోరే రవి యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పచ్చిపాల అశోక్, బొల్ల రవికిరణ్, స్వామి యాదవ్, చంద్రమొగిలి ప్రజలు పాల్గొన్నారు.

స్నేహితుడికి పూర్వ విద్యార్థుల చేయూత

నవతెలంగాణ-తాడ్వాయి

కాళ్ల పనిచేయకుండా పోయిన అంగవైకల్య స్నేహితునికి ఆర్థిక సాయం అందించి నిజమైన స్నేహానికి అర్థం చెప్పారు చిన్ననాటి స్నేహితులు. ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రానికి చెందిన ఇందిరానగర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో2005-06 బ్యాచ్ కు చెందిన 10వ తరగతి చదువుకున్న విద్యార్థిని తాటికొండ శారద, సోదరుడు (అన్న)అయిన తాటికొండ సాంబమూర్తి గత రెండు సంవత్సరాల క్రితం ప్రమాదవశాత్తు రెండు కాళ్లు కోల్పోయి ఆర్థిక ఇబ్బందులతో నాన్న ఇబ్బందులు పడుతున్నాడు. విషయం తెలుసుకున్న తోటి పూర్వపు విద్యార్థులు, కత్రిమ కాళ్లు పెట్టుకోవడానికి రూ. 6600/- నగదు ఆర్థిక సహాయం బుధవారం అందించారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ బంగారు సాంబయ్య, ఠాకూర్ సురేందర్ సింగ్‌లు మాట్లాడుతూ మనతో పాటు కలిసి చదువుకున్న తాటికొండ శారద వాళ్ళ అన్న పడుతున్న ఇబ్బందులు తెలుసుకొని స్నేహితులందరి సహాయంతో అతన్నిఆదుకోవడానికి ముందుకు రావడం చాలా హర్షించదగ్గ విషయం అన్నారు. క్లాస్ మెంట్ అన్న తాటికొండ సాంబమూర్తి కోలుకొని నడిచే విధంగా అన్ని సహాయ సహకారాలు అందిస్తామని, ఇలాంటి అవసరాలు వచ్చినా 2005- 2006 ఇందిరానగర్ పాఠశాల జడ్పిహెచ్ఎస్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ సొసైటీ ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనవాసి జిల్లా సంఘటన మంత్రి నూనె రాజు, ఇండియన్ ఆర్మీ దాసరి ప్రవీణ్ కుమార్, ఫైర్ డిపార్ట్మెంట్ రేగా భార్గవ్, తుమ్మల రాజేందర్, బిజెపి జిల్లా నాయకులు కొర్నెబెల్లి సేనాపతి, బైరి అభిలాష్, చౌగాని వెంకటేష్, తాటికొండ రమణ చారి, మంతెన చిరంజీవి, గుంపుల శ్రీనివాస్, కొత్త ప్రసాద్ మొదలగు పూర్వపు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వినోద్ కుటుంబానికి అండగా ఉండి ఆదుకుంటాం

మద్దినేని తేజ రాజు బిజెపి మండల అధ్యక్షుడు

నవతెలంగాణ-గోవిందరావుపేట

అనారోగ్య కారణాలతో మృతి చెందిన వినోద్ కుటుంబానికి బిజెపి పార్టీ ఎల్లవేళలా అండగా ఉండి ఆదుకుంటుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు మద్దినేని తేజ రాజు అన్నారు. బుధవారం మండలంలోని పాపయ్యపల్లి గ్రామంలో బాండావత్ వినోద్‌కుమార్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న రాత్రి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు అజ్మీర చందూలాల్ తనయుడు ములుగు వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్ డాక్టర్ అజ్మీర ప్రహ్లాద్ వారి కుటుంబంతో ఫోన్లో మాట్లాడి సంతాపం తెలిపి ఓదార్చారు. ప్రహ్లాద్ ఆదేశాల మేరకు వినోద్ కుమార్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించడం జరిగిందనీ తేజ రాజు తెలిపారు. వినోద్ కుటుంబానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.

బాలింతలకు గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలోనీ పసర నాగారం, నేతాజీ నగర్ గ్రామాల అంగన్వాడి సెంటర్లో బుధవారం గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారం అందించడం జరిగిందని తాడువాయి ఐసిడిఎస్ సెక్టార్ సిడిపిఓ జి.మల్లేశ్వరి తెలిపారు. అంగన్వాడి టీచర్లు సమ్మెలో ఉన్నప్పటికీ ప్రత్యామ్నాయ మార్గాలను ఎంపిక చేసుకొని ఇన్చార్జిలను నియమించి సెంటర్ల నిర్వహణకు లోటు లేకుండా చూస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పోషణ్ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ ఎన్ శ్రావణి, వార్డు సభ్యురాలు ధారావత్ అన్నపూర్ణ పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి

తెలంగాణ ఆశ వర్కర్ యూనియన్ మండల అధ్యక్షురాలు జయసుధ - కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ధర్నా

నవతెలంగాణ-తాడ్వాయి



ఆశ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఆశా వర్కర్ల యూనియన్ మండల అధ్యక్షురాలు నాలి జయసుధ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ఆశా వర్కర్లతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశాలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పారితోషికాలను రూ. 18 వేలకు పెంచి ఫిక్సిడ్ వేతనం ఇవ్వాలని అన్నారు. పారితోషికం లేని అదనపు పనులు ఆశాలతో చేయించకూడదని, టీబీ స్ప్యూటమ్ డబ్బాలను ఆశలతో మోయించే పని రద్దు చేయాలన్నారు. టిబి, లెప్రసీ, కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లు వెంటనే చెల్లించాలన్నారు. అంతేకాకుండా ఆశాలకు ఈఎస్ఐ ప్రావిడెంట్ ఫండ్ ఖచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశాలు కవిత, రమాదేవి, అనిత రత్న కుమారి, మంజుల, ఆదిలక్ష్మి, పద్మ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థిపై బురదజల్లడం సరికాదు

అవిశ్వాసానికి పూనుకున్న వార్డు సభ్యులు

నవతెలంగాణ-ములుగు

ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి పై బురద జల్లడం సరికాదని అంటూ కాల్వపల్లి గ్రామ వార్డుసభ్యులు అన్నారు. ములుగు జెడ్పీ చైర్ పర్సన్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేఅభ్యర్థి బడే నాగజ్యోతితోనే తమ గ్రామ అభివృద్ధి చెందిందని వారు స్పష్టం చేశారు.బుధవారం బీఆర్ఎస్ పార్టీ ఉప సర్పంచ్ అంటూ కాల్వపల్లి నుండి మాది రెడ్డి సంపత్ రెడ్డిని ములుగు ఎమ్మెల్యే ధనసరి అనసూయ కాంగ్రెస్‌లో చేర్చుకోవడం హస్యస్పదమని అతని బీఆర్ఎస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదని, రూపాయల 10లక్షలు యిచ్చి ప్రలోబాలకు గురి చేస్తున్నదని వారు అన్నారు. ఈసందర్భంగా కాల్వపల్లి గ్రామంలోని 8 మంది వార్డుసభ్యులు ములుగు ఆర్డీఓ సత్యపాల్ రెడ్డికి అవిశ్వాసం తీర్మాణం ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో కాల్వపల్లి వార్డుసభ్యులు గోపనబోయిన విజయ, యాలం మురళీ, గోపనబోయిన మంజుల, నల్లముక్క శ్రీను, సిద్దబోయిన సులోచన, కుడుముల సారలక్ష్మీ, సిద్దబోయిన వెంకన్న, వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ కాల్వపల్లి సర్పంచ్ మాదిరెడ్డి అరుణ-సంపత్ రెడ్డి

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా కేంద్రంలోని తాడ్వాయి మండలం జిల్లా పరిషత్ చైర్మన్ బడే నాగజ్యోతి స్వగ్రామమైన కాల్వపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు సర్పంచ్ మాదిరెడ్డి అరుణ సంపత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీనీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిగా, వారికి కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశో క్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ రవి చందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, పట్టణ అధ్యక్షులు చింత నిప్పుల భిక్షపతి, బీసీ సెల్ మండల అధ్యక్షులు, సహకార సంఘ పాలక వర్గ సభ్యులు యాశాడపు మల్లయ్య, బీసీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి అంబటి రవి, ఎస్.సి.సెల్ మండల ఉపాధ్యక్షులు పురుషోత్తం నారాయణ, జిల్లా నాయకులు పురుషోత్తం నర్సింహులు, ఓదెలు, కొరగట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



గణనాథునికి ఘనమైన వీడుకోలు

నవతెలంగాణ-మంగపేట

తొమ్మిది రోజుల పాటు మండపాల్లో కొలువై పూజలు అందుకుని అలరించిన గణపయ్యను వెళ్లిరా గణపయ్య...వెళ్ళిరావయ్య...అంటూ మండల ప్రజలు బుధవారం తుది వీడుకోలు ఘనంగా పలికారు. మండల కేంద్రమైన మంగపేటతో పాటు మేజర్ గ్రామ పంచాయతీ కమలాపురం, తిమ్మంపేట, బిక్షంపేట,మల్లూరు, రాజుపేట గ్రామాల్లో పదుల సంఖ్యలో కొలువైన గణనాధులను ట్రాక్టర్ల పై నిలిపి మేళ తాళాలతో ఊరేగిస్తూ ఏటూరునాగారం మండలం ముళ్లకట్ట వద్దకు తీసుకువెళ్లి నిమజ్జనం చేయగా, కొన్ని గ్రామాల వారు మండలంలోని నర్సింహాసాగర్ ప్రాజెక్టులో గణనాథులను నిమజ్జనం చేశారు.

వేలంలో గణేష్ లడ్డు దక్కించుకున్న ఆటో డ్రైవర్

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ వీధిలో ఉన్న గణేష్ లడ్డూను బుధవారం ఆటో సాంబశివరావు అధిక ధర పాడి కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ తాను చేస్తున్న పని చిన్నదైనా ఇలాంటి విఘ్నాలు అవరోధాలు ఇబ్బందులు కలగకుండా సాఫీగా సాగిపోవాలని నమ్మకంతో అధిక ధరకు పాడి లడ్డూను పొందడం జరిగిందన్నారు. అందరూ సంతోషంగా ఉండి వచ్చే సంవత్సరం వినాయక చవితిని మరింత ఘనంగా నిర్వహించుకోవాలని కోరుకున్నట్లు తెలిపారు.

భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ఉద్యమించాలి : డివైఎఫ్ఐ

నవతెలంగాణ-వెంకటాపురం



భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ఉద్యమించాలని డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గుండమల్ల సాగర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. భగత్ సింగ్ జయంతి వేడుకలను మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళలర్పించారు.అనంతరం డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గుండమల్ల సాగర్ మాట్లాడుతూ ఈ దేశ దాస్య సుంకాలు తెంచడంలో భగత్ సింగ్ తన పోరాట పటిమ చూపారని తెలిపారు. భగత్ సింగ్ అంటే పోరాట నిప్పు కనిక అని, ఆయ న పోరాట స్ఫూర్తితో యువతీ, యువకులంతా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంభిస్తున్న నిరుద్యోగ వ్య తిరేక విధానాలకు వ్యతిరేకంగా తమ ఉపాధి హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు కొండ గొర్ల సంజు, కాట గోవర్ధన్, గుమ్మడి చంటి, మల్లికార్జు తదితరులు పాల్గొన్నారు.

ఆశాల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి

సెకండ్ ఏఎన్ఎంల సంఘం అధ్యక్షురాలు సరోజన

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సెకండ్ ఏఎన్ఎంల సంఘం మండల అధ్యక్షురాలు పీ.సరోజన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు మూడవరోజు చేపడుతున్న ఆశా కార్యకర్తల సమ్మెకు సరోజన పూర్తి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సరోజన మాట్లాడుతూ 18 వేల కనీస వేతనం అమలుపరుస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న రికార్డులను ప్రభుత్వమే ఖర్చులతో భరించి ముద్రించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పాటుతో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చి ఆశా కార్యకర్తలకు న్యాయం చేకూర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లక్ష్మితో పాటు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వాతంత్ర సమరయోధుల సేవలు గొప్పవి

పెద్దపల్లి పోస్టల్ డివిజన్ సూపరిండెంట్ ప్రభాకర్



నవతెలంగాణ-భీమదేవరపల్లి

స్వాతంత్ర ఉద్యమంలో సమరయోధుల పాత్ర గొప్పదని పోస్టల్ పెద్దపల్లి డివిజన్ సూపరిండెంట్ పసునూరి ప్రభాకర్ అన్నారు తపాల శాఖ ఆజాదిక అమత్ మహోత్స వముల భాగంగా మేరి మాటి మేరా దేశ్ కార్యక్రమం మండలంలోని ముల్కనూర్ ముత్తారం చంటయ్య పల్లి గ్రామాల్లో బుధవారం నిర్వహి ంచారు ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధుల గ్రామాల్లోని వారి ఇంటికి వెళ్లి వారసులను పరామర్శించారు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు వారు నివసించిన ప్రదేశంలోని మట్టిని సేకరించి ప్రధానమంత్రి కార్యాలయానికి పంపనున్నట్లు తెలిపారు ఉద్యమంలో వారి కషి మరువలేనిదని కొనియాడారు ముల్కనూర్ కూన రోశయ్య ముత్తారం రేణిగుంట్ల వెంక టయ్య చంటయ్యపల్లి కంతుల సమ్మయ్య వారసులను శాలువలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సూపర్నెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ హుజురాబాద్ సునీల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ జమ్మికుంట మోహన్ పంచాయతీ కార్యదర్శులు పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి పదవీని త్యాగం చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ



నవతెలంగాణ-శాయంపేట

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవిని తణప్రాయంగా త్యాగం చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని చేనేత సొసైటీ చైర్మన్ మామిడి శంకర్ లింగం అన్నారు. మండల కేంద్రంలోని చేనేత సొసైటీలో, కొప్పుల గ్రామంలో బుధవారం ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సొసైటీ చైర్మన్ మామిడి శంకర్ లింగం, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సామల మధుసూదన్ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నిజాం నిరంకుశత్వానికి, రజాకార్ల దాష్టికానికి వ్యతిరేకంగా పోరాడి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేనేత జౌళి శాఖ మంత్రి పదవిని సైతం తణపాయంగా రాజీనామా చేసిన గొప్ప త్యాగశీలి అని కొనియాడారు. పద్మశాలి కులస్తులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగడానికి అహర్నిశలు కషి చేశాడని, చేనేత సహకార సంఘాలను నెలకొల్పుటకు తన శక్తి వంచన లేకుండా పాటుపడ్డారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు బూర లక్ష్మీనారాయణ, రంగు ఆనందం, దాసరి సమ్మయ్య, దిడ్డి ప్రభాకర్, కార్మికులు పాల్గొన్నారు.

ఊరేగింపుగా నిమజ్జనానికి తరలిన గణపతి

సెలెక్ట్ మోటార్స్ 19 వ గణపతి కి ఘనంగా వీడ్కోలు



నవతెలంగాణ-మట్టెవాడ

తొమ్మిది రోజులపాటు పూజలు అందుకున్న ములుగు రోడ్డు లోని సెలెక్ట్ మోటార్స్ లో కొలువై ఉన్న గణనాధునికి సెలెక్ట్ మోటార్స్ యాజమాన్యం సిబ్బంది బుధవారం ఘనంగా వీడ్కోలు పలికారు. పూజా కార్యక్రమాలు ముగి సిన అనంతరం సెలెక్ట్ మోటార్స్ ఆధ్వర్యంలో డప్పు, సప్పుల్ల మధ్య నిమజ్జనానికి బయలుదేరిన గణనాధుని ముంగిట నత్యాలు చేస్తూ పండుగ వాతావరణంలో గణపతిని తరలించారు. గత 19 సంవత్సరాలుగా సెలెక్ట్ మోటార్స్ ఆధ్వర్యంలో గణనాధునికి వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను జరుపుకుంటున్నట్లుగా నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ సురేందర్ నాథ్, జగన్నాథ్ రెడ్డి, విష్ణు వర్ధన్ రావు, మహేందర్ రెడ్డి, సెలెక్ట్ మోటార్స్ సిబ్బంది పాల్గొన్నారు.

గంగమ్మ ఒడిలో గణనాథుడు



నవతెలంగాణ-ఆత్మకూర్

బై..బై..గణేషా..అంటూ భక్తులు గంగమ్మ ఒడికి గణనాథులను భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు.బుధవారం ఆత్మకూర్ మండలంతో పాటు మల్లంపల్లి, దుగ్గొండి, శాయంపేట, నల్లబెల్లి హన్మకొండ,వరంగల్ నుండి భారీ సంఖ్యలో జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న కటాక్షపూర్ పెద్ద చెరువుకు భారీగా తరలివచ్చాయి. తహసిల్దార్ సురేష్ కుమార్,సిఐ రవి రాజు ఆధ్వర్యంలో గణనాధుని నిమజ్జనాన్ని ఆర్డీవో శ్రీనివాస్ ,ఎంపీపీ మార్క సుమలత,ఎంపీఓ చేతన్ రెడ్డి,సర్పంచ్ల ఫోరం నాయకులు మచ్చిక యాదగిరి, రబీయాబి హుస్సేన్ మొదటి వినాయకుని నిమజ్జనం చేసి ప్రారంభోత్సవం చేశారు.జాతీయ రహదారిపై వాహనాలకు ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

పశ్చిమ నియోజకవర్గంలో

కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

యువజన కాంగ్రెస్ ప్రధాన

కార్యదర్శి బీమా వినయ్ కుమార్

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర యువజన అధ్యక్షులు శ్రీ శివసేన రెడ్డి గారు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి, నేషనల్ సెక్రటరీ సాగరిక రావు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రేపల్లె రంగనాథన్, ఆదేశాల మేరకు పశ్చిమ నియోజకవర్గం 4 డివిజన్ పెద్దమ్మ గడ్డలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బీమా వినయ్ కుమార్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ మహబూబాద్ పార్లమెంట్ ఇన్చార్జి తౌటమ్ చందు, తోట పవన్ ,వడ్డేపల్లి రమేష్ అనిల్, పల్లె కిరణ్ ,సదరం సురేష్ శ్రీను, ఇనుముల అజయ్, హనుమకొండ వెంకట్ అర్జున్, రమేష్, రాజు, బబ్బులు, పోలేపాక సాయి, ఐలన్న ,మలేష్ రవి, గౌతమ్,రాములు తదితరులు పాల్గొన్నారు.

లోక కళ్యాణం కోసమే గణపతి జననం

హసన్‌పర్తి ఎస్సై కందుల అశోక్‌కుమార్

నవతెలంగాణ-హసన్‌పర్తి

లోక కళ్యాణం కోసమే గణపతి జననమని ఎస్సై కందుల అశోక్‌కుమార్ అన్నారు. మండల కేంద్రం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి నవరాత్రి ఉత్సవాలలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. స్వయంగా గణపతికి హారతి ఇచ్చి తీర్థప్రసాదాలను స్వీకరించి, దీవెనలు పొందారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రపంచదేశాలు అనుసరించడం మన దేశం సంస్కృతి గొప్పతనానికి నిదర్శనమన్నారు. మన సంస్కృతిని కాపాడుకుంటూ భావితరాలకు మార్గదర్శనం కావాలన్నారు. దైవ చింతనతోనే సమాజంలో శాంతిభద్రతలు కాపాడబ డుతాయన్నారు. ధర్మాన్ని కాపాడితే ధర్మం మనల్ని కాపాడుతుందన్నారు. ప్రతి ఒక్కరు సనాతన ధర్మాన్ని పాటించి దేశ భద్రత కోసం పనిచేయలన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు వల్లాల శ్రీకాంత్‌గౌడ్, పిట్టల ముక్తీశ్వర్, కుక్కల ముక్తేశ్వర్, గోపరాజు రాజుకుమార్, బోయిని ప్రసాద్, గోపరాజు ప్రసాద్, చంటి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

సిఆర్పిఎఫ్ ఉద్యోగానికి ఎంపిక పట్ల సిఐ హర్షం



నవతెలంగాణ-కమలాపూర్

సిఆర్పిఎఫ్ ఉద్యోగానికి ఎంపికైన కొయ్యడ అమర్ ను సీఐ సంజీవ్ అభినందించారు. బుధవారం మండల కేంద్రానికి చెందిన కొయ్యడ అమర్ మధ్యప్రదేశ్ రాష్ట్రంలో సిఆర్పిఎఫ్ ఉద్యోగానికి ఎంపిక కావడంతో కొయ్యడ అమర్ కు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ సంజీవ్ మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి కష్టపడి చదివినట్లయితే ఉద్యోగం సాధించవచ్చని సూచించారు. శిక్షణలో అధికారులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కోయడ అమర్ మాట్లాడుతూ ఉద్యోగం కోసం ఎలా ప్రిపేర్ అయితే ఉద్యోగాన్ని పొందవచ్చు పలు సలహాలు సూచనలు చేసిన సీఐ సంజీవ్ కు కతజ్ఞతలు తెలిపారు. సిఐ సంజీవ్ చేసిన సలహాలు సూచనలు ఉపయోగపడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ,రైటర్ మోహన్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సిబ్బంది సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్



నవతెలంగాణ-హసన్‌పర్తి

అంగన్‌వాడీ సిబ్బంది సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్ అన్నారు. మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయం ఆవరణలో గత 17 రోజులుగా నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది నివరదిక సమ్మేను ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. 17వ రోజు కార్యక్రమంలో భాగంగా వంటావార్పులో పాల్గొని శాంతియుతంగా నిరసన తెలిపారు. అనంతరం కార్పోరేటర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతే రాష్ట్రంలో వెట్టిచాకిరి పెరిగిందన్నారు. పాలకులు దోపిడీలకు అలవాటు పడి ప్రజల రక్తం పీలుస్తున్నారని విమర్శించారు. ఉద్యోగులకు ప్రతి నెల సమయానికి జీతాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ సిబ్బంది న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయకుంటే ప్రజాఉద్యమాలకు శ్రీకారం చుట్టి ప్రభుత్వాన్ని గద్దె దించుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పోతరాజు ప్రభాకర్, తాళ్ల రమేష్, అంగన్‌వాడీ సిబ్బంది తంగెళ్లపల్లి స్వరూపరాణి, కిరీట, స్వరూప, నిర్మళ, భవాని, వనమాల, శైలజ, కమల, లక్ష్మీ, భాగ్య, రజనీ, ఉమామహేశ్వరి, ఉమ, తదితరులు పాల్గొన్నారు.

దామెర లో జాతీయ పోషణ మాసం సంబరాలు

నవతెలంగాణ-దామెర

దామెర మండల కేంద్రంలో జాతీయ పోషణ మాసం సంబరాలను ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ కాగితాల శంకర్ ,జడ్పిటిసి కల్పనా కష్ణమూర్తి హాజరైనారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కల్పన కష్ణమూర్తి దామెర గ్రామంలోని 25 మంది గర్భిణీ స్త్రీలకు పోషణ శ్రీమంతం నిర్వహించారు .ఎంపీటీసీ పోలం కపాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆడబిడ్డల ఆరోగ్యం కోసం ఆరోగ్యలక్ష్మి, కేసీఆర్ కిట్, అమ్మ ఒడి లాంటి పథకాలను ప్రవేశపెట్టి ఆడబిడ్డల ఆరోగ్యంగా ఉండేలా ఆరోగ్యవంతమైన బిడ్డలను సమాజానికి అందించే విధంగా అవసరమైనటువంటి పోషకాహారం వైద్య సహాయం అందించడం జరుగుతున్నదని ఈ అవకాశాన్ని మహిళలు ఉపయోగించుకోవాలని అన్నారు. ఐసిడిఎస్ ద్వారా చేస్తున్నటువంటి పోషణ మాసం కార్యక్రమానికి ఆరోగ్యం పోషకాహారం పట్ల ప్రజల్లో కలిగిస్తున్న అవగాహన పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఐసిడిఎస్ సిబ్బందిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాణి ,అంగన్వాడీ టీచర్స్ వనజ, రజిత ,గౌరీ ,కోమల ,రామకష్ణ ,లావణ్య ,సుమలత, పద్మ మరియు గర్భిణీ స్త్రీలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
8
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
గురువారం | సెప్టెంబర్ 28, 2023 | www.navatelangana.com

దాతలను సన్మానించిన గణపతి ఉత్సవ కమిటీ



నవతెలంగాణ-గణపురం

మండలంలోని లక్ష్మారెడ్డిపల్లి గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం విగ్రహ దాత ఒద్దుల రేణుక వాసుదేవరెడ్డి అన్నదాతలు పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, రెడ్డి గణేష్ రెడ్డి ప్రసాద దాత: రామిడి అమరేందర్ రెడ్డి, లడ్డు గ్రహీత ఒద్దుల ప్రదీప్ రెడ్డి, వేద పండితులు హరీ రఘుకుమార్ శర్మ. గణపతి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు ఘనంగా సన్మానించారు.

అధైర్యపడొద్దు అండగా ఉంటా

జెడ్పీ చైర్మెన్ పుట్ట మధూకర్



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మంథని నియోజకవర్గం మహదేవ్‌పూర్ మండల కేంద్రానికి చెందిన ఎం సత్యం అనారోగ్యంతో భాధపడుతూ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. సహాయం కోసం మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్‌ను సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.1,00,000 విలువైన ఎల్‌ఓసి మంజూరు చేయింఆచరు. మంజూరైన ఎల్‌ఓసిని జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ వ్యక్తిగత సహాయకులు నిమ్స్ హాస్పిటల్ కి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులకు బుధవారం ఎల్‌ఓసీ పత్రాన్ని అందజేశారు.



పరిసరాల పరిశుభ్రత

మనందరి బాధ్యత

సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్‌రావు

నవతెలంగాణ-గణపురం

ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుకోవాలని సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్ రావు అన్నారు. బుధవారం చెల్పూర్ గ్రామం లో స్వచ్ఛత హి సేవ ర్యాలీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత అత్యంత ముఖ్యమని జబ్బులనుండి అదే మనల్ని కాపాడుతుంది అన్నారు. గ్రామంలోని ప్రజలందరూ చెత్తబుట్టలను తప్పనిసరిగా ఉపయోగించాలన్నారు. ఆకుపచ్చ రంగు బుట్టలో తడి చెత్త, నీలం రంగు బుట్టలో పొడి చెత్తను వేయాలన్నారు. ఎంజీఎం స్కూల్ పిల్లలతో గ్రామపంచాయతీ నుండి అంబేద్కర్ సర్కిల్ మీదుగా ర్యాలీని నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత పై విద్యార్థులు నినాదాలు చేస్తూ అవగాహన కల్పించారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో విద్యార్థుల చేత మరియు గ్రామ ప్రజల చేత స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లెక్కల అరుంధతి, ఎస్ బి ఎం కోఆర్డినేటర్ వెంకటేష్, వార్డు సభ్యులు విద్యాసాగర్, అంజద్, కళ్లెపు రవి, పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్, సీసీ శకుంతల, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, ,తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం గోదావరిలో ప్రశాంతంగా వినాయక నిమజ్జనం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గోదావరి నది వద్ద బుధవారం ప్రశాంతంగా వినాయక నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. భూపాలపల్లి జిల్లాతో పాటుఇతర జిల్లా కేంద్రంలో నుంచి మహదేవపూర్ మండలం నుంచి అన్ని గ్రామాల నుండి గత తొమ్మిది రోజులుగా గణనాథులు పూజలు చేసి బుధవారం గణపతిలను నిమజ్జనం చేశారు. నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి సంఘటన జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు చేపట్టారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్, మత్స్యశాఖ, ఇతర అధికారులు పాల్గొని నిమజ్జనం కార్యక్రమం విజయవంతం చేశారు.



గణనాథులను దర్శించుకున్న పీఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవ పూర్ మండల కేంద్రంలో వివిధ కుల సంఘాలు యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకులను బుధవారం పీఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలుచేశారు. అనంతరం వారికి ఆర్థిక సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గృహలక్ష్మిలో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టాలి

వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు మాచర్ల వంశీకృష్ణ గౌడ్

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచర్లలో గృహలక్ష్మి, దళితబంధు పథకాలు ఉన్నవారికె రావడం,అవినీతి జరిగిందనే ఆరోపణలపై ప్రభుత్వం, సంబంధించిన అధికారులు వెంటనే విచారణ చేపట్టాలని భూపాలపల్లి జిల్లా వికలాంగుల హాసక్కుల పోరాట సమితి అధ్యక్షుడు మాచర్ల వంశీ కృష్ణ గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. నిరుపేద ప్రజలకు సహాయం చేయాల్సిందిపోయి బీఆర్ఎస్ నాయకులు ఇండ్లు ఉన్న వారితో కుమ్మక్కై రూ.20వేల నుంచి రూ.30వేలకు అక్రమ వసూళ్లకు పాల్పడి నట్లు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు విచారణ చేపట్టి అర్హులకు న్యాయం చేసి, జాబితా నుంచి అనర్హులను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.

కొనసాగుతున్న ఆశాల సమ్మె

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఆశ కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో మండల కేంద్రమైన తాడిచెర్ల తహసీల్దార్ కార్యాలయం ముందు బుధవారం 3వరోజు మండలంలోని ఆశాలు నిరవధిక సమ్మె చేపట్టారు. మహిళ గర్భం దాల్చినప్పటి నుంచి ఆసుపత్రిలో చేరే వరకు, పుట్టిన బిడ్డ నుంచి రెండేళ్ల చిన్నారుల వరకు టీకాలు వేయించడం, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, క్షయ వ్యాధులను గుర్తించి వారికి తగిన వైద్యం అందించడం,ప్రాణాంతకమైన కరోనా వైరస్ సేవలం దించడం ఇలా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే ప్రతి పథకంలో తాము సేవలందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో...

పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలి

జెడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీ హర్షిని రాకేష్

బాపూజీ జయంతి, విగ్రహ ఏర్పాటుకై భూమి పూజ

నవతెలంగాణ-డెస్క్

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, పద్మశాలి ముద్దుబిడ్డ, మాజీ మంత్రి, తెలంగాణ జాతిపిత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలని జయశంకర్ భూపాలపల్లి జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్ అన్నారు. బుధవారం కాటారం మండల కేంద్రమైన గారేపల్లి లో గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చౌరస్తాలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతోత్సవాలు, బాపూజీ విగ్రహం ఏర్పాటులో భాగంగా భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. జక్కు శ్రీహర్షిని రాకేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కాటారం మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు దోమల సమ్మయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జక్కు శ్రీహర్షిని రాకేష్ తో పాటు సర్పంచ్ తోట రాధమ్మ, ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్, ఎంపిటిసి జాడి మహేశ్వరి, పీఏసీఎస్ చైర్మన్ చల్లా నారాయణరెడ్డి, సీఐ రంజిత్‌రావు తదితరులు పాల్గొన్నారు. పద్మశాలి సంఘం నాయకులు దోమల సమ్మయ్య తో పాటు పులి అశోక్, దాసరి గట్టయ్య, మాచర్ల రాజేందర్, పల్నాటి బలరాం, కొండా వెంకటేశ్వర్లు, కుసుమ సమ్మయ్య, అమత సంతోష్, గాదే రమేష్, ఎలుగం సత్యనారాయణ, వలుస వెంకటేశ్వర్లు, సంగెం వెంకటస్వామి, పలనాటి రాములు, దోమల సత్యనారాయణ, కనుకుట్ల శ్రీనివాస్, ఎలుగం రవి, అందె సత్యనారాయణ, మాచర్ల సత్యనారాయణ, ఎలగం రాజనారాయణ, బత్తుల శ్రీకాంత్, దోమల రాజబాబు, పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.



బడుగుల అభ్యున్నతికి కషి చేసిన మహనీయులు కొండా

నవతెలంగాణ-మల్హర్ రావు

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన మహనీయులు స్వాతంత్ర్య సమరయోధుడు మూడు పర్యాయాలుగా సాగిన తెలంగాణ ఉద్యమ నేత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని తాడిచర్ల పద్మశాలి సంఘం నాయకులు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన తాడిచర్ల లో పద్మశాలి కుల సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 108వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక భూమిక పోషించి రాజకీయ నాయకుడిగానే కాకుండా రాజనీతిజ్ఞుడిగా విశేష కీర్తి పొంది చరిత్ర పుటల్లో స్వయం కృషితో తన పేరును తనే లిఖించుకున్న పద్మశాలి ముద్దు బిడ్డ కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. చిన్న నాటి నుంచి ఉద్యమాలే జీవితంగా బతికి, తన సర్వస్వాన్ని పేద ప్రజల ప్రజల కోసం ధారపోసిన మహనీయుడని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం మంత్రి పదవిని తణప్రాయంగా వదులుకున్నాడని గుర్తు చేశారు. వడమే కాకుండా తెలంగాణ వచ్చే వరకు ఏ ఒక్క పదవిని తీసుకోనని చెప్పి ఆచరించిన మహణీయుడు బాపూజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు ముడితనపెల్లి ప్రభాకర్. వేముల రాజమల్లు, ముడితనపెల్లి నారయణ, ముడితనపెల్లి భూమయ్య, వేముల శంకర్, జల్లారపు ప్రసాద్, పినుమల్ల శ్రీనివాస్, బండి శేఖర్, జల్లారపు రాజేందర్, ఇప్పకాయల బాపు, జల్లారపు లింగయ్య పినుమల్ల సది. శేఖర్, నారయణ, తదితరులు పాల్గొన్నారు.





ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

మండల కేంద్రమైన తాడిచెర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా నోడల్ అధికారి, కళాశాల ప్రిన్సిపాల్ దేవరాజు ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి అధ్యాపకులు మాట్లాడుతూ.. కొండా లక్ష్మణ్ బాపూజీ తాను నమ్మిన విశ్వాసంతో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం రాజీలేని పోరాటం నడిపి తెలంగాణ తొలి,మలి దశ ఉద్యమంలో పాల్గొని నిజాం నిరంకుశ పాలనపై వ్యతిరేకంగా తాను చేసిన త్యాగాలు పోరాటాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రవీందర్ అధ్యాపకులు. నరేందర్, వెంకట్ రెడ్డి, నరేష్, రమేష్, భరత్ రెడ్డి, రవి, ఉమామహేశ్వరి, కళాశాల సిబ్బంది రాములు, షబ్బీర్ ఎన్ఎస్-ఎస్ వాలంటీర్స్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసింది శ్రీధర్ బాబే

పుట్ట మధు చేసింది శూన్యం కాంగ్రెస్ ఆరోపణ



నవతెలంగాణ-మల్హర్ రావు

మంథని నియోజకవర్గంతోపాటు మండలాన్ని అన్ని విధాల అభివద్ధి చేసింది కాంగ్రెస్ పార్టీ, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబేని,మాజీ ఎమ్మెల్యే పుట్ట మదు చేసింది శున్యమని,ప్రజా ఆశీర్వాద యాత్రలో మదప్ప మాట్లాడింది అంతా అబద్దని మండల ఎంపీపీ చింతలపల్లి మల్హర్ రావు, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా ఎస్సిసెల్ చైర్మన్ దండు రమేష్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య అన్నారు.బుధవారం రాజయ్య అధ్యక్షతన మండల కేంద్రమైన తాడిచెర్లలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు పుట్ట నాలుగేళ్ల ఎమ్మెల్యేగా మండలంలో చేసింది ఏమిలేదని,అభివద్ధి అంతా తమ నాయకుడు శ్రీధర్ బాబే చేసినట్లుగా చెప్పారు. అభివద్ధిపై తాము చర్చకు సిద్ధమన్నారు. 40 ఏళ్లలో కాంగ్రెస్ ఏమి చేయలేదనడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పాలనలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు, భూపంపిణీ,పాఠశాలలు,రోడ్లు తదితర అభివద్ధి చేసినట్లుగా తెలిపారు. మదు అనుచరులు దళిత బందు,గహలక్ష్మీ,బిసి బందు ప్రభుత్వ పథకాల్లో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. మంథని నియోజకవర్గ ప్రజలు మదు వ హ య ం వ హ ట ల ం నమ్మరని,బిఆర్ఎస్ నాయకులు హత్యలు,అత్యాచారాలకు పాల్పడటం ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొండ రాజిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్లు వొన్న తిరుపతి రావు, సంగ్గెం రమేష్, యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, ఉప సర్పంచ్ చెంద్రయ్య, నాయకులు ఐత రాజిరెడ్డి, కేశారపు చెంద్రయ్య, ఇందారపు ప్రభాకర్,అశోక్ రావు,బొబ్బిలి రాజు,మల్కాఅడుసుదం రావు,సతీష్,రాగం రమేష్,రాజ సమ్మయ్య దుర్గ ప్రసాద్,శంకర్ పాల్గొన్నారు.

దళిత బహుజనలకు రాజ్యాధికారం సీపీయూఎస్ఐతోనే సాధ్యం

సీపీయూఎస్ఐ దళిత బహుజన శ్రామిక విముక్తి రాష్ట్ర కార్యదర్శి దైద వెంకన్న



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

దళిత బహుజనలకు రాజ్యాధికారం సీపీయూఎస్ఐ తోనే సాధ్యం అని సీపీయుఎస్ఐ దళిత బహుజన శ్రామిక విముక్తి రాష్ట్ర కార్యదర్శి దైద వెంకన్న అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా సి పి యు ఎస్ఐ సమావేశానికి జిల్లా కమిటీ సభ్యుడు జాడి గట్టన్న అధ్యక్షతన వహించగా దళిత బహుజన శ్రామిక విముక్తి రాష్ట్ర కార్యదర్శి దైద వెంకన్న ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... రాష్టంలో బీఆర్ఎస్ కేంద్రంలో బీజేపీ తోడు దొంగలు అని విమర్శించారు. మళ్ళీ 5 ఏళ్ళు ప్రజలను మోసం చేయడానికి మభ్యపెడుతున్నారని ఆరోపించారు. కోసం గతంలో మేనిపెస్టో ఇచ్చిన హామీలను నిరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తూ ఇప్పటికి కేజీ టు పీజీ ఉచిత నిర్భంద విద్యను, ఫీజు రియంబర్స్మెంట్, రైతు వ్యతిరేక చట్టాలను అమలు చేస్తూ రైతు రాజ్యంన్ని తెస్తున్నామని ప్రగల్భాలు చెప్తున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రాష్టంలో దళితులకు 3ఎకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని చెప్పి సంపూ ర్ణంగా ఇవ్వకుండానే మరోవైపు దళిత బందు అనే కొత్త పథకం తీసుకువచ్చి దళిత వాడల్లో దళితలకు గొడవలు పెట్టిస్తున్న బీఆర్ఎస్, కేంద్రంలో బీజేపీ సనాతన ధర్మం పేరు మీద దళిత మహిళలను గుడిలోకి రానివ్వకుండా అడ్డుకుంటూ ప్రజలు చూస్తుండగానే కొట్టి చంపడం హేయమైన చర్య అన్నారు. ఝార్ఖండ్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర రాష్టాలలో దళితలపై విపరీతమైన దాడులు చేస్తు న్నారన్నారు. ఇలాంటి అగ్రకుల బ్రాహ్మణ మను వాద పార్టీలను వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు..

15 లీటర్ల గుడుంబా పట్టివేత



నవతెలంగాణ-మహాదేవపూర్

మహదేవపూర్ మండల గోదావరి నది ఒడ్డున ఉన్న "ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్ట్- మేడిగడ్డ బ్యారేజ్" వద్ద 15 లీటర్ల గుడుంబాను మహాదేవపూర్ పోలీసులు బుధవారం పట్టుకున్నారు. మహారాష్ట్ర గడ్చిరోలి (జిల్లా) సీరోంచ తాలూకా నడికుడ గ్రామానికి చెందిన చెందిన జనగాం సమ్మయ్య గుడుంబా తరలిస్తుండగా ఎస్సై రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కానిస్టేబుల్లు ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్ట్- మేడిగడ్డ బ్యారేజ్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా జనగం సమ్మయ్య 15 లీటర్ల గుడుంబాను తరలిస్తుండగా పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు తరిలించి జనగం సమ్మయ్య పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు..



నిరుపేద గుండె బాధిత చిన్నారులకు ఆపరేషన్

అందరి గుండెల్లో నిలిచిపోయిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్‌కు బ్రిటన్ నుండి ప్రత్యేక గుండె సంబంధిత పిల్లల డాక్టర్ల బృందం రావడరతో విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి నిరుపేద పిల్లలను దష్టిలో పెట్టుకొని తన సొంత ఖర్చుతో వారికోసం వెహికల్ ఫుడ్ అరెంజ్ చేసి భూపాలపల్లి, ములుగు, పెద్దపెల్లి, హనంకొండ,జిల్లాలకు సంబంధించిన సుమారు 15 మంది నిరుపేద గుండె బాధిత పిల్లలను వారి తల్లిదండ్రులను బుధవారం హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రికి తీసుకువెళ్లారు. వారి పిల్లలను డాక్టర్లతో చెకప్ చేయించి అందులోని కొంతమంది పిల్లలకు గుండె ఆపరేషన్ చేయించారు. అలాగే మందులు కూడా ఇప్పించామని చైర్మన్ మారుతి అన్నారు. పిల్లల తల్లిదండ్రులు మాట్లాడుతూ మేము నిరుపేద వారిమని కూలి పనికి వెళ్తే గాని ఇల్లు గడవని పరిస్థితి తమదని, తమ పిల్లలకు గుండె జబ్బులు రావడంతో అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామన్నారు. మా పరిస్థితి తెలుసుకొని జయశంకర్ ఫౌండేషన్ వాళ్లు సొంత ఖర్చుతో హైదరాబాద్ ఆస్పత్రికి తీసుకువచ్చి ఉచితంగా ఆపరేషన్ చేయించి అన్ని విధాలుగా ఆదుకున్నారని ధన్యవాదాలు తెలిపారు.

వినాయకుని నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని ఘనప సముద్రం చెరువులో వినాయకుడి నిమజ్జనం ఏర్పాట్లను బుధవారం రాత్రి జిల్లా ఎస్పీ కరుణాకర్ రెడ్డి పరిశీలించారు. బుర్రకాయ గూడెం గ్రామసముద్రం చెరువులో వినాయకుడి నిమజ్జనం కోసం భారీ ఏర్పాట్లు చేయగా సింగరేణి ఆధ్వర్యంలో రిస్క్యుటీమ్ పెద్ద క్రేను సింగరేణి సెక్యూరిటీ గార్డ్స్ రప్పించారు పోలీసుల ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో వినాయకుడి నిమజ్జనం చేసేందుకు గర్భసముద్రం చెరువులోకి భారీ సంఖ్యలో హాజరుకాగా ఆ ఏర్పాట్లను పరిశీలించారు ఎస్పీ వెంట డీఎస్పి రాములు, సీఐ పెను చందర్, ఎస్సై మచ్చ రామ్మూర్తి తదితరులు ఉన్నారు.

